# వాసవి న్యూస్

జనవరి 2025 రూ.15/-




**VASAVI CLUBS INTERNATIONAL©** అధికారిక మాసపత్రిక

*An ISO 9001-2015 Social Service Organisation* *Regd.No.800/2008*


థీమ్ ఆఫ్ ది ఇయర్ **HUMANITY**

ప్రోగ్రామ్ ఆఫ్ ద ఇయర్ **COMMUNITY**





## 2025 ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్

# Vn. ఇరుకుల్ల రామకృష్ణ



## మదురై ఐకాన్ మధుర స్మృతులు

## విసిఐ హెడ్‌బోర్డ్‌లో అగ్రనేతలు



## కష్టమర్ల నమ్మకమనే స్వర్ణగిరిపై మానేపల్లి

## నూకల మురళీకృష్ణ భుజాలపై NRI క్లబ్‌ల జెండా

## 2025లో మీరు పట్టిందల్లా బంగారం కావాలంటే?

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్

VASAVI CLUBS INTERNATIONAL
Live to Serve

THEME OF 2025
## HUMANITY

PROGRAMME OF THE YEAR
## COMMUNITY



Vn. Diamond * KCGF
**ERUKULLA RAMAKRISHNA**
International President 2025

**C** **COMMUNITY:** (మన బలగం)
ఆర్య వైశ్యుల సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు

**O** **OWNING SOCIETY:** (మన సమాజం)
సమాజంలో విభిన్న వర్గాల శ్రేయస్సు కోసం విభిన్న సేవా కార్యక్రమాలు.
పుట్టుకతో మతి చాంచల్యంతో జన్మించిన అభాగ్యులకు కేంద్ర ప్రభుత్వ సంస్థతో కలిసి ఏడాది పొడవునా చేయాల్సిన కార్యక్రమాలు 'వాసవి మనోనేస్తం'.

**M** **MOTHER MATHA:** (మన ఇలవేల్పు):
మన కులదైవం వాసవి అమ్మవారికి నివేదించే వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**M** **MOTHER NATION:** (మనదేశం):
వాసవియన్ల దేశభక్తిని చాటే వైవిధ్య భరిత కార్యక్రమాలు

**U** **UNITY:** (మన బంధం):
వాసవియన్ల మధ్య ఫెలోషిప్ పెంచే వినూత్న కార్యక్రమాలు

**N** **NEW THOUGHTS:** (మనం వినూత్నం):
అనుకోని ఆర్థిక అవసరాలకు తక్షణ సాయం-రక్షణ కవచం కింద వాసవియన్లకు ఉపకరించే కార్యక్రమం.

**I** **INSTITUTIONAL PROGRESS:** (మన సంస్థ):
వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ సర్వతోముఖాభివృద్ధికి 8 విశిష్ట కార్యక్రమాలు, పథకాలు.

**T** **TIME FOR SMART SERVICE:** (మన హృదయం):
కేలండర్ ఆఫ్ ఈవెంట్స్ కాక తక్కువ సమయంలో వాసవియన్ల దైనందిన కార్యక్రమాలకు ఆటంకం కలుగకుండా చేసే సేవాకార్యక్రమాలు

**Y** **YOUTH CONNECT:** (మన యువత):
యువతను విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఐదు కార్యక్రమాలు

2025
50 సేవా కార్యక్రమాల సమాహారం

జిల్లాలు, క్లబ్‌లకు కార్యచరణ ప్రణాళిక వచ్చే సంచికలో...

సేవకే తొలి ప్రాధాన్యం

# వాసవి న్యూస్

జనవరి 2025

RNI NO: TELTEL/2014/58489 Rs.15/-

VASAVI CLUBS INTERNATIONAL అధికారిక మాస పత్రిక




## జనవరి ఫస్ట్ తెలతెలవారుతుండగా విశాఖ రైల్వేస్టేషన్ బయట

జనవరి 1 సేవకే తొలి ప్రాధాన్యం అంటూ ప్రమాణస్వీకారం నాడు ప్రకటించిన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్-2025 ఇరుకుల్ల రామకృష్ణ జనవరి 1న విశాఖ వెళ్లారు. రైలు దిగడంతోనే అక్కడ సిద్ధంగా వున్న వి201ఎ జిల్లా గవర్నర్ తమ్మన అమర్‌నాథ్‌తో కలిసి స్టేషన్ బయట ఫుట్‌పాత్‌లపై చలికి వణుకుతూ, ముడుచుకు పడుకున్న యాచకులు, అభాగ్యులకు దుప్పట్లు కప్పారు. వాళ్ల కళ్లలో ఆశ్చర్యం...ఆనందం! ఐకాన్-2025లో తన సిగ్నేచర్ సర్వీస్ ప్రోగ్రామ్ వాసవి మనోనేస్తం అని వెల్లడించిన ప్రెసిడెంట్ మనో వికలాంగుల కేంద్రాన్ని సందర్శించి అక్కడి చిన్నారుల బోధనకు లెర్నింగ్ కిట్స్ అందజేశారు. జనవరి 1వ తేదీన తొలి గుడ్‌విల్ విజిట్ సప్తవర్ణాలు సార్థకమైంది.

## విషయసూచిక


- ఇరుకుల్ల మనసులో మాట.......................... 4
- వాసవి మనోనేస్తం శ్రీకారం........................ 5
- పదవీ బాధ్యతల స్వీకారం......................... 6
- పట్టిందల్లా బంగారం కావాలంటే................. 8
- కొత్తనేతల పూర్వాపరాలు........................ 10
- మురళీకృష్ణ ఎన్ఆర్ఐ క్లబ్‌ల విస్తరణ ............ 14
- జిల్లాల్లో కొత్త నాయకత్వ నూతనోత్తేజం ......... 15
- గవర్నర్లను కలుసుకుందాం ...................... 17
- ఐకాన్ ద లెజెండ్ విశేషాలు ..................... 22
- కొత్త జిల్లా వి601ఎ అవతరణ ................. 28
- లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు.............. 30
- ఐదు భాషల్లో విప్రో ............................ 31
- ప్రైజ్ ఉంది పుష్పా.............................. 33


## ఐ.ఇ.సి. ఆఫీసర్లకు బంపర్ ఆఫర్

జనవరి 3న ఇంటర్నేషనల్ హెడ్‌బోర్డ్ చార్జి టేకింగ్ కాగానే ఐ.ఇ.సి. ఆఫీసర్లకు 2025 కార్యక్రమాలను వివరించే కార్యక్రమం విన్‌టెక్ జరిగింది. దీనికి ఐ.ఇ.సి. ఆఫీసర్ శిరిపురం రాజేష్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ప్రసిద్ధ మోటివేటర్ గంపా నాగేశ్వరరావు ఫైలెట్ ఫ్యాకల్టీగా వ్యవహరించారు.


- 2025లో చేపట్టే వివిధ కార్యక్రమాలకు ఛైర్మన్లుగా ఇ.ఇ.సి. ఆఫీసర్లే వుంటారని ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ ప్రకటించారు.
- అంతర్జాతీయ పూర్వ అధ్యక్షుల ఆశీస్సులతో 2015లో చేపట్టే 50 కార్యక్రమాలకు ఐ.ఇ.సి. ఆఫీసర్లే సారథ్యం వహించి విజయవంతం చేస్తారు.
- ఉదాహరణకు సామూహిక షష్టిపూర్తి, కార్తీక వనభోజనాల కార్యక్రమా నికి ఐ.ఇ.సి. ఆఫీసర్ మానేపల్లి రామారావు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రకటించారు.

ఐ.ఇ.సి. ఆఫీసర్ల హర్షధ్వానాలతో హాలు దద్దరిల్లింది.

## జనవరిలో ఇవి చేద్దాం...



- జనవరి 15: రంగోలి, పతంగుల పోటీలు
- జనవరి 26: రిపబ్లిక్ డే
- జనవరి 30: మహాత్మాగాంధీ వర్ధంతి
- జనవరి 31: వాసవిమాత ఆత్మార్పణ (అమ్మవారి ఆలయ దర్శనం, కుంకుమార్చనలు)






## మదురై ఐకాన్ అదిరింది

మదురైలో కాలు పెడుతుండానే చిరుజల్లులు, చల్లటి గాలులతో స్వాగతం. సువిశాల దేవాలయంలో కొలువైన మీనాక్షి అమ్మవారి దర్శనం, ఎల్.ఇ.డి. స్క్రీన్ల వెలుగులో ప్రకాశిస్తున్న పెద్ద హాలులో వేలాది వాసవియన్ల మధ్య కూర్చొని అగ్రనేతల ప్రసంగాలు వినడం.

4 రాష్ట్రాల రుచులతో మూడు పూటలా విందు భోజనం. ఏడాది పాటు కృషి చేసిన ప్రతి నేతకూ ఏదోఒక జ్ఞాపిక, రిటర్న్ గిఫ్ట్‌తో తిరుగు పయనం. రవిచంద్రన్ ఐకాన్ ద లెజెండ్‌కు హ్యాట్సాఫ్...

## మీ నగలు ఎప్పటికీ ధగధగలాడాలంటే..

**ఆభరణాలను అలంకరించుకోవడంలో ఉన్నంత శ్రద్ధ వాటిని శుభ్రంగా వుంచుకోవడంలో చాలామందికి వుండదు. అందుకే ఆభరణాలను శుభ్రపరచడానికి మేలైన చిట్కాలు...**



ఆభరణాలను దాదాపుగా ఇంట్లోనే శుభ్రపరచుకోవడం శ్రేయస్కరం. ఖర్చు తక్కువ అవుతుంది. బయట శుభ్రపరచడానికి ఇచ్చినప్పుడు తలెత్తే మోసాలను అరికట్టవచ్చు. వెండి, బంగారం, ప్లాటినమ్, పూసలు, రాళ్లు ఇలా ఆభరణాలను విడివిడిగా వుంచాలి. లిక్విడ్ సోప్ డ్రాప్స్ (మార్కెట్లో లభిస్తాయి) వీటిని ఆభరణాల మీద వేసి మృదువుగా రుద్ది, కడిగి, మెత్తని నూలు వస్త్రంతో తుడవాలి. ఇంకా దుమ్ము, జిడ్డు ఉన్నాయి...పోవడంలేదు అనుకుంటే క్లబ్ సోడాను ఉపయోగించాలి. బంగారు ఆభరణాల జిడ్డు వదలాలంటే 15 నిముషాల పాటు సబ్బు నీటిలో వుంచి, తర్వాత శుభ్రపరచాలి. ఆభరణాల మురికిని తీసివేయడానికి బ్రష్‌ను వాడుతుంటారు. ఇందుకు మృదువైన బ్రష్‌ను ఉపయోగించాలి. టూత్‌బ్రష్, కొనుగోలు చేసే ముందు లేబుల్‌పై 'సాఫ్ట్ బ్రిస్టల్స్' అని ఉన్నది తీసుకోవాలి. బ్రష్‌తో ఆభరణాలను శుభ్రం చేయడానికి ముందు దాన్ని పది నిముషాలు వేడినీటిలో నానబెట్టి ఆ తర్వాత ఉపయోగించాలి. దీనివల్ల బ్రష్ కుచ్చు మృదువుగా తయారవుతుంది. ఫలితంగా ఆభరాణలకు హాని కలగదు. మురికి కూడా వదులుతుంది. ఐబ్రో బ్రష్, హెయిర్ డ్రై బ్రష్‌లను ఆభరణాల శుభ్రతకు ఉపయోగించకూడదు.

# వాసవి న్యూస్

VASAVI CLUBS INTERNATIONAL® అధికారిక మాస పత్రిక

VASAVI CLUBS INTERNATIONAL® Regd.No. 800/2008
An ISO 9001-2015 Social Service Organisation
Plot No.21, Near Childrens Park,Sreepuri Colony, Kakaguda, Karkhana, Secunderabad-500015. Cell: 098850 22121
Website : www.vasaviclubs.org E-mail: vasaviclubs.org@gmail.com
www.facebook.com/vcivasavi

సంపుటి : 10 సంచిక : 5
పేజీలు : 36 వెల : రూ. 15/-



## సంపాదక మండలి

అంతర్జాతీయ అధ్యక్షులు
Vn. ఇరుకుల్ల రామకృష్ణ
✆: 9553777888

ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్
Vn. శిద్ధా సూర్యప్రకాశరావు
✆: 9246461111

అంతర్జాతీయ కార్యదర్శి (పరిపాలన)
Vn. గార్లపాటి శ్రీనివాసులు
✆: 98494 22380

అంతర్జాతీయ కార్యదర్శి (సేవలు)
Vn. బోడా సాయి సూర్య ప్రకాశ్
✆: 98494 99385

అంతర్జాతీయ కోశాధికారి
Vn. సుజాత రమేష్ బాబు
సెల్ : 9884338220

కంటెంట్ & ప్రెజెంటేషన్
శ్రీ ఎస్.వి. సురేష్
✆8639428450


## వి.సి.ఐ. గెస్ట్‌హౌస్‌లు

వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్‌కు విజయవాడ, తిరుపతి, హైదరాబాద్‌ల్లో గెస్ట్‌హౌజ్‌లున్నాయి. మన వాసవియన్లు, ఆర్యవైశ్యులు, విజయవాడ, హైదరాబాద్, తిరుపతిలకు పనులపై వెళ్లినప్పుడు హోటల్స్ కంటే మెరుగైన సౌకర్యాలతో, తక్కువ టారిఫ్‌కు లభ్యమయ్యే వి.సి.ఐ. గెస్ట్‌హౌజ్‌లకే ప్రాధాన్యత ఇవ్వండి. ముందే రూమ్ బుక్ చేసుకునేందుకు వివరాలు.

- **హైదరాబాద్ :** ఎ.సి. రూమ్‌లు, టి.వి., హాట్ వాటర్, వై-ఫై సౌకర్యాలు, 24 గంటల చెక్ ఔట్ వెసులుబాటు, డబుల్ బెడ్‌రూమ్, రూ.999/- నుంచి రూ.1199/-
  **సంప్రదించండి :** జి.శివాని: 6300622492, ఫ్లాట్ నెం, 21, న్యూ చిల్డ్రన్స్ పార్క్, శ్రీపురి కాలనీ, కాకాగూడా, కార్ఖానా, సికింద్రాబాద్-500015.
- **విజయవాడ :** ఎ.సి. రూమ్‌లు, 150 మంది, 100 మంది, 50 మంది సామర్థ్యంతో ఫంక్షన్ హాల్స్, రూమ్ టారిఫ్: రూ.999/-, పెళ్లిళ్ళు, ఎంగేజ్‌మెంట్స్, బేబీషవర్, బర్త్‌డే పార్టీలు, మీటింగ్‌లు, ట్రైనింగ్స్. సంప్రదించండి: 7995144472, రాజీవ్ నగర్ రోడ్, పాయకాపురం, విజయవాడ-15.
- **తిరుపతి :** ఎ.సి, నాన్ ఎ.సి రూమ్‌లు రూ.1200/- నుంచి. 24 గంటల చెక్‌అవుట్ సౌకర్యం.
  **సంప్రదించండి :** పుట్టా లోక్‌నాథ్, మేనేజర్ 9666740740, 8333932390, 877299911. డోర్ నెం:21-2-234/2 సత్యనారాయణ పురం, అలిపిరి దగ్గర, తిరుపతి.

## పదవి పరమానందం కాదు...పదిమందికీ సేవామార్గం



వాసవియన్ డైమండ్‌స్టార్ కె.సి.జి.ఎఫ్
**Vn. ఇరుకుల్ల రామకృష్ణ**
**అంతర్జాతీయ అధ్యక్షులు-2025**

వాసవియన్ సోదరులకు

జై వాసవి!

మీరందరూ నాకు చిరపరిచయస్తులే కానీ కొత్త సంవత్సరంలో నూతన హోదాలో మిమ్మల్ని కలవడం ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. అయితే నేను హోదాలకు ఉబ్బితబ్బిబ్బయ్యేవాడిని కాను. పదవులను పనిచేసేందుకు మార్గం గా భావిస్తాను. హోదాలను సేవ చేసే బాటగా పరిగణిస్తాను.

**"సముద్రం అందరికీ ఒక్కటే. కానీ, ఈత వచ్చిన వాడికి ముత్యాలు దొరుకుతాయి. వల వేయడం నేర్చుకున్న వాడికి చేపలు చేజిక్కుతాయి. కళ్లప్పగించి నిలబడి చూసేవాడికి కాళ్లు మాత్రం తడుస్తాయి. జీవితం కూడా అంతే...అందరికీ ఒక్కటే జీవితం. కానీ మన ప్రయత్నం, కృషి ఎంతగా వుంటే అంతగా ఫలితం ఉంటుంది"**

ఒక జాలరి తెల్లవారుజామునే సముద్రంలోకి వేటకు వెళ్లాడు. బాగా లోపలికి వల విసిరాడు.వలను తిరిగి లాగుతుంటే బరువుగా అనిపించింది. జాలరి ఆనందంతో పొంగిపోయాడు. అపారమైన మత్స్యసంపద తన వలకు చిక్కిందని...వలను పడవలోకి లాగాడు. ఇంకా తెల్లవారకపోవడంతో వలలో ఏం పడ్డాయో కనిపించడంలేదు. చేతులతో తడిమి చూశాడు. గట్టిగా రాళ్లలా చేతికి తగిలాయి. నిరాశతో కుంగిపోయాడు. ఒడ్డుకు వచ్చి నిస్సత్తువగా కూర్చొని వలలోని రాళ్లను ఒక్కోటి సముద్రంలో విసరసాగాడు. అన్నీ విసిరాక చివరి రాయిని విసురుతుంటే తెల్లవారింది. ఆ వెలుతురులో నీటిలో తాను విసిరిన చివరి రాయిని చూస్తూ షాక్‌కు గురయ్యాడు. అప్పటివరకు రాళ్లను కొని సముద్రంలోకి విసిరేసినవి నిజంగా రాళ్లు కాదు. వజ్రాలు. వలనిండా దొరికిన వజ్రాలను జాలరి చేజేతులారా నీటిపాలు చేశాడు.



చూశారా! జాలరి ఎలాంటి అవకాశాన్ని కోల్పోయాడో. ఎటువంటి అదృష్టాన్ని నీట కలిపాడో.

మన ముందుకు అవకాశాలు వివిధ రూపాల్లో వస్తాయి వాటిని మనం గుర్తించాలి. ఆపై శ్రమించి సద్వినియోగం చేసుకోవాలి. విజయాలు సాధించాలి

2025 సంవత్సరంలో అమ్మవారు నాకు ప్రసాదించిన పదవిని నేనొక మహదావకాశంగా భావిస్తున్నాను. సంస్థకు, సమాజానికి సేవ చేసే మార్గంగా భావిస్తున్నాను. ఇదేవిధంగా క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారుల నుంచి జిల్లా ఆఫీసర్ల వరకు అంతర్జాతీయ ఆఫీసర్లు ప్రతి హోదాను సేవ చేసేందుకు అవకాశంగా భావించాలి. మనమంతా కలిసి 2025లో సేవాకా ర్యక్రమాల్లో పునీతమవుదాం.

మీ సోదరుడు
**సదా వాసవిమాత...వాసవియన్ల సేవలో**
వాసవియన్ డైమండ్‌స్టార్ కె.సి.జి.ఎఫ్.

**Vn.ఇరుకుల్ల రామకృష్ణ**
**అంతర్జాతీయ అధ్యక్షులు-2025**

> **"నేను మార్చలేని దాన్ని అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నాను"**
> **- అబ్దుల్ కలాం**



SUCCESS STORY

# కస్టమర్ల నమ్మకమనే స్వర్ణగిరిపై మానేపల్లి జువెల్లర్స్

నేటి హైదరాబాద్‌కు తలమానికమైనది ఏది? చార్మినార్, గోల్కొండ, రామోజీ ఫిల్మ్ సిటీ? అవును ఇవన్నీ భాగ్యనగరానికి కంఠాభరణాలే. అయితే ఇటీవలి కాలంలో రాజధాని నగరానికి పసిడికాంతులు అద్దిన దేదీ?

ఈ ప్రశ్న వేయగానే అందరి చూపులు భువనగిరి వైపు వెళతాయి. అందరి వేళ్లు మానేపల్లి హిల్స్ వైపు చూపుతాయి.మానేపల్లి కుటుంబం అవిశ్రాంత కృషితో అక్కడ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని సాక్షాత్కరింపజేశారు. అదే...నేడు హైదరాబాద్ వచ్చే ప్రతి పర్యాటకుడు, నగరంలో నివసించే ప్రతి పౌరుడూ సందర్శించా లని ఉత్సాహపడుతున్న స్వర్ణగిరి. పేరుకు తగ్గట్టుగానే స్వర్ణగిరిని సృష్టించింది బంగారు ఆభరణాల వ్యాపార కుటుంబం. భార్య మృత్యుంజయురాలు కావడంతో మానేపల్లి రామారావు సంకల్పాన్ని కుమారులిద్దరూ మానేపల్లి గోపీకృష్ణ, మురలీకృష్ణ. ఏ ఉనికీలేని గుట్టను స్వర్ణగిరిగా మార్చారు. ఏడుకొండల స్వామిని, వాసవి అమ్మవారితో సహా దేవతామూర్తులను దివినుంచి భువికి తీసుకువచ్చారు.

## మానేపల్లి జ్యువెల్లర్స్‌కు 150 ఏళ్ల చరిత్ర

ఒక వ్యాపారాన్ని పదేళ్లు సాఫీగా చేయడమంటే...'కష్టమే' అంటాం. అదే ఒక సంవత్సరం పాటు ఒక వ్యాపారాన్ని 'తళతళ' లాడుతూ చేయాలంటే 'అబ్బో...దుర్లభం' అనేస్తాం. కానీ ఒక వ్యాపారం...అదీ కస్టమర్ల అభిరుచులు ఎప్పటికప్పుడు మారిపోతుండే బిజినెస్ కొన్ని శతాబ్దాలుగా తరం- తరం మారుతూ పరంపరగా జీవనదిలా పవవళ్లు తొక్కుతుంటే 'నిజమా?' అని నిర్ఘాంతపోతాం.

ఆ బిజినెస్ ఏమిటి?దానిని నడుపుతున్నదెవరో తెలుసుకోవాలన్న కుతూహలం కదలాడుతుంది. సరిగ్గా ఈ కుతూహలమే హైదరాబాదీల జీవితంతో విడదీయ రాని బంధం ఏర్పరచుకున్న మానేపల్లి జ్యువెలర్స్.

మానేపల్లి ఇంటిపేరు. హైదరాబాద్ వాసుల ఇంటింటిలో సుపరిచితమైన పేరు. మానేపల్లి జ్యువెల్లర్స్ అధినేత మానేపల్లి రామారావు. ఆయన తండ్రికి తాతగారు 1890లో ప్రారంభించారు. అప్పటికే వైశ్యులు బంగారం వ్యాపారంలో రాణిస్తున్నారు.

మానేపల్లి రాఘవులు 125 సంవత్సరాల క్రిందట ప్రారంభించిన నగల వ్యాపారం నేటికీ ధగధగలాడుతోంది. నాలుగోతరం లో మరింత విస్తరిస్తోంది. నేటి అధినేత మానేపల్లి రామారావుతో మాట్లాడుతుంటే-ఆయన ఒక్క వ్యాపారం గురించి మాట్లాడుతున్నట్టుం డదు. ఒక పరిశ్రమ (ఇండస్ట్రీ)ను తెలుసుకుంటున్నట్టుంటుంది. ఏ ఒక్క వ్యాపారామైనా అది భాగమైన పరిశ్రమతో ముడిపడి వుంటున్నది సత్యం.






Vn. మానేపల్లి రామారావు

**125 సంవత్సరాల మానేపల్లి జ్యువెల్లర్స్‌కు ప్రస్తుతం నాలుగోతరం ప్రాతినిధ్యం వహిస్తోంది. తరాలు మారినా తరగని కస్టమర్ల విశ్వాసం మానేపల్లి సొంతం**

బంగారు నగల వ్యాపారమూ అంతే. 'హైదరాబాద్ పాలకుడు నిజాంకు ముత్యాలపై మోజు. నగరంలో నగల వ్యాపారానికి బీజం. ఈ ముత్యాలపై మక్కువ నిజాం పాలనలో అందరికీ అంటుకుంది. దాంతో హైదరాబాద్‌లో ముత్యాల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతుండేది. దేశం నలుమూలలనుంచి ముత్యాల వర్తకులు ఇక్కడికి వచ్చి వాలేవారు' అని మానేపల్లి రామారావు పరిశ్రమ పుట్టుక గురించి చెబుతారు.

## గోల్డ్ నియంత్రణతో అష్టకష్టాలు

ఈ ఒరవడే హైదరాబాద్‌లో స్వర్ణ వ్యాపారం స్థిరపడటానికి కారణమైంది. ప్రస్తుతం దేశంలో ముంబయి తర్వాత హైదరాబాద్ బంగారం వ్యాపారానికి పెద్ద మార్కెట్. మానేపల్లి రామారావు తండ్రి స్వర్గీయ మానేపల్లి సుబ్బయ్య నుంచి 1973లో ఈ వ్యాపారాన్ని అందుకున్నారు.

అప్పటికే దేశంలో గోల్డ్ కంట్రోల్ యాక్ట్ అమల్లో వుండేది. దీని ప్రకారం బంగారం కొనడం, అమ్మడాన్ని నియంత్రించారు. దీంతో నగల వ్యాపారం మందగమనంలో సాగేది. దానితో మానేపల్లి స్టీల్ వ్యాపారంలో అడుగు పెట్టారు. 1963-64 నుంచి 1990 వరకు గోల్డ్ నియంత్రణ చట్టం అమల్లోనే వుంది. అయినప్పటికీ మానేపల్లి జ్యువెల్లర్స్ నావను ఒకపక్క స్టీల్ వ్యాపారం నడుపుతూ ఎదురుగాలిలో నడిపేందుకు రామారావు శ్రమించారు.

కొద్దికాలం చేసిన స్టీల్ వ్యాపారాన్ని వదిలేసి, గోల్డ్ బిజినెస్‌కే అంకితమయ్యారు. 1991లో పి.వి. నరసింహారావు ప్రధానమంత్రి అయిన తర్వాత బంగారంపై నియంత్రణ రద్దుతో చాలా రంగాలు విముక్తి పొందాయి. అప్పటికే కుటుంబ వ్యాపారంలో 18ఏళ్ల నుంచి ఈ రంగంపై లోతైన అవగాహన తెచ్చుకున్న మానేపల్లి రామారావు వ్యాపారాన్ని పరుగులెత్తించారు.

## కస్టమర్ల నమ్మకమే పెట్టుబడి

ప్రతి వ్యాపారానికి ఒక ఆయువుపట్టు వుంటుంది. అలాగే బంగారానికి కస్టమర్ల నమ్మకమే ప్రాణం అంటారు రామారావు. కస్టమర్లు చెల్లించేదానికి, ఎంపిక చేసుకున్న బంగారం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకుండా అందించడం మానేపల్లి తొలిరోజు నుంచి అలవాటు చేసుకున్న వ్యాపార సూత్రం అని రామారావు చెబుతారు. అందుకే ప్రభుత్వం బి.ఇ.ఎస్-హాల్ మార్కును ప్రవేశపెట్టగానే హైదరాబాద్‌లో దాన్ని అమలు చేసిన తొలి సంస్థ మానేపల్లి.

అప్పటివరకు నాణ్యత, నమ్మకం విషయంలో స్వయంగా నిర్దేశించుకున్న నియమాన్ని ఇప్పుడు మరో స్వతంత్ర సంస్థ ముద్ర వేయించుకు నే అవకాశం చిక్కింది. నగల తయారీ కేంద్రం నుంచి హాల్‌మార్క్ నాణ్యతా ప్రమాణాలు నిర్దేశించే కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని మరో స్వతంత్ర సంస్థ పరిశీలించి చివరగా ఆ నగలపై తయారీ తేదీతో సహా హాల్ ముద్ర పడుతుంది. నగరంలో ధైర్యంగా ముందుకు వచ్చి హాల్ మార్క్‌ను అమలు చేసిన తొలి సంస్థ కావడంతో కస్టమర్లు వెలువెత్తారు. మానేపల్లి పట్ల వారి నమ్మకం రెట్టింపయింది. మానేపల్లి వ్యాపారం క్రమేపీ ఎదిగింది. అయితే నగల వ్యాపారం 'కత్తిమీద సాము' అంటారు రామారావు. 'మారుతున్న కస్టమర్ల అభిరుచులు, అవసరాలను నిశితంగా గమనిస్తుండాలి. నాడిని ముందే పసిగట్టి దానికి తగ్గట్టు డిజైన్లు చేతివృత్తి దారులతో (స్వర్ణకారులు) సిద్ధం చేయాలి. దాన్ని కస్టమర్లకు తెలిసేలా మార్కెట్ చేయాలి. ఆపై షోరూమ్‌కు వచ్చే కస్టమర్లకు ఆకర్షణీయంగా ప్రెజెంట్ చేయాలి. ఇన్ని దశలను అత్యంత వృత్తి నైపుణ్యంతో పూర్తి చేస్తేనే వ్యాపారం నిలిచేది' అని మానేపల్లి రామారావు చెప్పారు.

## వాసవియన్‌గా సేవలు

ఇప్పుడాయన వయసు 67 ప్లస్‌లో వున్నారు. 2013లో షష్టిపూర్తి అయిన తర్వాత వ్యాపారాన్ని కొడుకులు మురళీకృష్ణ, గోపీకృష్ణలకు అప్పగించారు. అప్పటికే చదువులు పూర్తి చేసుకున్న కొడుకులు తండ్రి వద్ద స్వర్ణ వ్యాపార మౌలిక సూత్రాలు-పాటించాల్సిన విలువలు ఆకళింపు చేసుకున్నారు. మురళీకృష్ణ-గోపీకృష్ణ మరింత అధునాతన రీతిలో మానేపల్లి జ్యువెల్లర్స్ ను ముందుకు తీసుకెళుతున్నారు. అయితే మానేపల్లి రామారావువ్యాపారం నుంచి పూర్తిగా దూరం కాలేదు. రోజులో కొంత సమయం కొడుకుల వేగానికి తన అపార అనుభవాన్ని జోడిస్తుంటారు. మరో శతాబ్దకాలం మానేపల్లి రాణించడానికి పునాది వేస్తుంటారు. మరికొంత సమయం వాసవిక్లబ్ సీనియర్ సిటిజన్స్, సికింద్రాబాద్ ద్వారా సమాజసేవకు వినియోగిస్తుంటారు. మానేపల్లి రామారావు ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్-ప్రెసిడెంట్. అందుకే నేడు హైదరాబాద్‌లో ఎన్ని బ్రాండ్లు ఉన్నా, ఎన్ని షోరూమ్‌లున్నా కస్టమర్ల తొలి ప్రాధాన్యం మానేపల్లి జ్యువెల్లర్స్‌దే. తమను ఇంతటివారిని చేసిన హైదరాబాద్ వాసులకు మానేపల్లి కుటుంబం స్వర్ణగిరిని సృష్టించి ఇస్తే...భాగ్య నగర వాసులు తమ హృదయసీమల్లో జ్యువెల్లర్స్‌ను ప్రతిష్ఠించుకున్నారు.

# సేవకే తొలి ప్రాధాన్యం

## బుద్ధిమాంద్యత పిల్లల సంస్థకు రూ.12 లక్షల వాహనం బహూకరణ

**ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ చార్జి టేకింగ్ నాడే తాను చేతల మనిషిని అని నిరూపించుకున్నారు. తాను ఏం చెబుతున్నానో దాన్ని స్వయంగా పాటించి చూపించారు.**

2025లో సేవకే తొలి ప్రాధాన్యం అని ప్రకటించిన ఇరుకుల్ల రామకృష్ణ పదవీ బాధ్యతల స్వీకరణ నాడే సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

జనవరి 3న వి.సి.ఐ. ప్రధాన కార్యాలయంలో మేధోపరమైన లోపాలతో బాధపడుతున్న పిల్లల సేవలకు వినియోగించేందుకు ఒక వాహనాన్ని 'నిపెడ్' సంస్థకు ఇరుకుల్ల రామకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా వాహన తాళాలను 'నిపెడ్' అధికార్లకు అందజేశారు.

ఇరుకుల్ల రామకృష్ణ గత ఏడాది నవంబర్‌లో సికింద్రాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిజబిలిటీస్–నిపెడ్ సంస్థను సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం–సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఈ కేంద్రంలో బుద్ధిమాంద్యం గల చిన్నారులకు ఉచిత సేవలు అందిస్తారు. వ్యాధి గుర్తింపు, అవసరమైతే చికిత్స, వారికి ప్రత్యేక బోధన, నైపుణ్య శిక్షణ అందించి ఈ తరహా చిన్నారులు పెరిగి పెద్దయ్యే నాటికి, సమాజానికి భారం కాకుండా చూస్తారు.

ఇక్కడి సేవలు చూసిన ఇరుకుల్ల రామకృష్ణ సంస్థ డైరెక్టర్ మేజర్(రిటైర్డ్) బి.వి. రాంకుమార్ ఇతర అధికార్లతో సుదీర్ఘంగా చర్చించారు. అధికారుల విజ్ఞప్తి మేరకు మొబైల్ వాహనాన్ని డొనేషన్‌గా అందిస్తామని ఇరుకుల్ల రామ కృష్ణ హామీ ఇచ్చారు.

### ముందుకొచ్చిన దాతలు

50 సేవాకార్యక్రమాలతో ప్రోగ్రామ్ ఆఫ్ ది ఇయర్ కమ్యూనిటీని ఎంచుకున్న ఇరుకుల్ల రామకృష్ణ తొలి సేవాకార్యక్రమంగా ఈ వాహనాన్ని ఇవ్వాలని నిర్ణయించి ఈ విషయాన్ని 2025 గవర్నర్ల తొలి సమావేశంలో వెల్లడించారు. బుద్ధిమాంద్యం గల చిన్నారులకోసం వాహనాన్ని ఇవ్వడానికి 32మంది గవర్నర్లు ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకొచ్చారు. ఫలితంగా రూ.6లక్షలు సమకూరాయి. మరో రూ.6లక్షలను దాతలు వి104ఎ జిల్లా వైస్ గవర్నర్లు వీరెల్లి సంతోష్‌కుమార్, తాళ్లపల్లి రాము సమకూర్చారు. దీంతో రూ.12లక్షల వ్యయంతో మారుతి ఎర్టికా వాహనాన్ని నిపెడ్‌కు బహూకరించారు.

### గ్రామగ్రామాన సేవలు

ఈ వాహనం ద్వారా నిపెడ్ సిబ్బంది హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను సందర్శించి ఇళ్లలో కదలలేని నిస్సహాయ స్థితిలో వున్న చిన్నారులకు వారి ఇంటివద్దనే చికిత్స అందిస్తారు. వాహనంలో 8మంది సిబ్బంది ప్రయాణించవచ్చు.


చార్జ్ టేకింగ్ నాడే గొప్ప సేవాకార్యక్రమానికి శ్రీకారం చుట్టి అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణను వాసవియన్ నేతలు అభినందించారు.




'నిపెడ్' సంస్థకు విసిఐ బహుకరించిన మారుతి-ఎర్టికా వాహనం





శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా వాహన తాళాన్ని అందజేస్తున్న ఇరుకుల్ల రామకృష్ణ. నిపెడ్ అధికారులు శ్రీనివాసులు, ఎ. వెంకటేశ్వరరావు.




కౌన్సిల్ చైర్మన్‌కి నిపెడ్ సేవలను వివరిస్తున్న ఇరుకుల్ల, శ్రీనివాసులు

# అట్టహాసంగా ఇరుకుల్ల











నగరం ముఖ్య కూడళ్లలో హోర్డింగ్‌లు, వి.సి.ఐ. ప్రధాన కార్యాలయానికి వెళ్లే మార్గంలో భారీ కటౌట్స్, ఫ్లెక్సీ బ్యానర్ల స్వాగత తోరణాలు, పూలదండలు, పుష్పగుచ్ఛాలు, శాలువలు, జై వాసవి నినాదాల మధ్య ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్–2025, హెడ్‌బోర్డు బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఒక వేడుకలాగా జరిగింది.

- ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా వాసవియన్ డైమండ్ స్టార్ కె.సి.జి.ఎఫ్. ఇరుకుల్ల రామకృష్ణకు 2024 అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్ చార్జ్ అప్పగించారు. తనకిష్టమైన నీలం రంగు భోజ్‌పూర్ సూట్‌లో వున్న ఇరుకుల్ల రామకృష్ణ పక్కనే అర్ధాంగి ఇరుకుల్ల మమత నిలువగా బాధ్యతలు చేపట్టారు.
- ఇంటర్నేషల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా వాసవియన్ సేవా సౌభాగ్య సేవా సంకల్ప కె.సి.జి.ఎఫ్. శిద్దా సూర్యప్రకాశరావు బాధ్యతలు చేపట్టారు. ఆయనకు 2024లో ఈ పదవిని నిర్వహించిన ఇరుకుల్ల రామకృష్ణ పదవీ బాధ్యతలు అప్పగించారు.
- ఇక 2025లో ఇంటర్నేషనల్ సెక్రటరీ పోస్టులు రెండింటిలో నియమితులైన వాసవియన్ విద్యాసంకల్ప కె.సి.జి.ఎఫ్. గార్లపాటి శ్రీనివాసరావు (అడ్మి నిస్ట్రేషన్), వాసవియన్ విద్యాసంకల్ప కె.సి.జి.ఎఫ్. బోడా సూర్యప్రకాష్‌లకు 2024 ఇంటర్నేషనల్ సెక్రటరీ డా॥ హెచ్.ఎస్. నాగభూషణ చార్జ్ అప్పగించారు.
- ఇంటర్నేషనల్ ట్రెజరర్‌గా సుజాతా రమేష్‌బాబుకు 2024 ట్రెజరర్

## 8000 కె.సి.జి.ఎఫ్‌ల రికార్డు

చార్జి టేకింగ్ నాడే ఇరుకుల్ల రామకృష్ణ పాత రికార్డులు తిరగరాశారు. వి.సి.ఐ.కి వెన్నెముక వంటి కె.సి.జి.ఎఫ్. విరాళాలను 8000 సమీకరించి పాత రికార్డును అధిగమించారు. గత సంవత్సరం పదవీ బాధ్యతల నాటికి 5555 కె.సి.జి.ఎఫ్. విరాళాలు సమకూరగా ఈ సంవత్సరం 8 వేలు సమీకరించడం రికార్డు సృష్టిస్తోంది. సాధారణంగా ఏడాది అంతా కష్టపడినా 8వేల కె.సి.జి.ఎఫ్.లు సాధించడం కష్టమయ్యే నేపథ్యంలో ఏకంగా చార్జ్ స్వీకరించిన రోజునే ఇంతటి భారీ లక్ష్యాన్ని చేరడం పట్ల ఇరుకుల్ల రామకృష్ణను అభినందనలతో ముంచెత్తారు. జనవరి 31వ తేదీనాటికి పదివేల కె.సి.జి.ఎఫ్.ల సాధన తమ సమీప లక్ష్యమని ఆయన ప్రకటించారు. ఇదే సమయంలో కొత్త సంవత్సరంలో క్లబ్‌ల రెన్యువల్ హోదాను తెలిపే1010 ఫార్మాట్లు, 800వరకు వి.సి.ఐ.కి చేరడం విశేషం.

# చార్జి టేకింగ్ వేడుక





పోస్టు నిర్వహించిన శిద్దా సూర్యప్రకాశరావు బాధ్యతలు అప్పగించారు.

## ప్రముఖుల అభినందనలు

అంతర్జాతీయ అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఇరుకుల్ల రామ కృష్ణను అభినందించేందుకు ప్రముఖులు తరలివచ్చారు.

- తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఛైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, తెలంగాణరాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, నిజామాబాద్ మాజీ శాసనసభ్యులు బీగాల గణేష్ గుప్తా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, డి.సి.పి- శ్రీనివాస గుప్తా, తెలంగాణ పోలీస్ హౌ జింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్, తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా, ప్రభృతులు ఇరుకుల్ల రామకృష్ణను శాలువాతో సత్కరించారు. పూలదండలతో అభినందించారు.



## వి.సి.ఐ. అగ్రనేతల ఆశీస్సులు

వి.సి.ఐ. అగ్రనేతలు పలువురు ఇరుకుల్ల రామకృష్ణ, శిద్దా సూర్యప్రకాశ రావు, హెడ్‌బోర్డ్‌కు అభినందనలు తెలిపారు. వీసంశెట్టి అయోధ్య రాములు, ముస్త్యాల శంకర్, యాదా నాగేశ్వరరావు, నూలి వెంకటరమణమూర్తి, ఆగిర్ వెంకటేష్, అయితా రాములు, గంపా నాగేశ్వరరావు, వంకదార వాసుదేవ రావు, పాత సుదర్శన్‌లు కొత్త టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలనుంచి ఐ.ఇ.సి. ఆఫీసర్లు,గవర్నర్లు, జిల్లా ఆఫీసర్లు, వివిధ స్థాయి నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఒక దశలో వి.సి.ఐ. కార్యాలయానికి వచ్చే దారుల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు క్రమబద్ధీకరించాల్సి వచ్చింది.



## పతాకాల ఆవిష్కరణ, పండితుల ఆశీర్వచనాలు

- చార్జ్ టేకింగ్‌కి ముందు, అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ వి.సి.ఐ. కార్యాలయ ఆవరణలో వి.సి.ఐ. పతాకం, వాసవి మాత జెండా, జాతీయ పతాకాలను ఎగురవేశారు. వాసవిక్లబ్స్ వ్యవస్థాపకులు కె.సి. గుప్తాతో సహా గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూల మాలలువేసి నివాళులు అర్పించారు.
- వాసవి అమ్మవారికి సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల్లో శిద్దా సూర్యప్రకాశరావు, గార్లపాటి శ్రీనివాసులు, బోడా సాయి సూర్యప్రకాశరావు, సుజాతా రమేష్‌బాబులు పాల్గొన్నారు.
- ప్రముఖ పండితులు శ్రీసంతోషాచార్యులు ఆశీర్వచనాలు అందజేశారు.






# 2025 సంవత్సరంలో మీరు పట్టిందల్లా బంగారం కావాలంటే?

అదెలా?

కేలండర్ మారినప్పుడలా పట్టిందల్లా బంగారం అవుతుందా?

అవ్వదు.

మనం చేసుకోవాలి. పట్టిందల్లా బంగారం చేసుకోవాలి.

బలంగా కోరుకోవాలి. సాధించాలన్న కాంక్ష అంతరాంతరాల్లో జ్వలించాలి. ప్రతి రోజునీ ఒక కొత్త అవకాశంగా మార్చుకోవాలి. ప్రతి సవాలునీ సావకాశంగా మలచుకోవాలి.


**బిల్‌గేట్స్, సత్య నాదెండ్ల, సుందర పిచ్చయ్, జెఫ్ బెజోన్, ముఖేష్ అంబానీ, నరేంద్ర మోదీ, రాజమౌళి, గుకేష్...**

ఇలా మీ రోల్ మోడల్ ఎవరైనా...వారిలా మీరూ విజయాలు సాధించ వచ్చు.

**"ఈ ప్రపంచంలో ఎవరు సాధించిన విజయాన్నయినా...మనమూ అదే సంకల్పంతో...అదే కృషితో సాధించవచ్చును"** అన్న వాస్తవాన్ని విశ్వసిస్తే చాలు. నమ్మకం వుంటే చాలు.

## నమ్మిన ఒకే ఒక్కడు

ఒక ఊరు వర్షాలు లేక నీటి కోసం కటకటలాడుతోంది. పంటల కు నీరు లేదు. తాగేందుకు చుక్క నీరు లేదు. ఆ ఊరికోరోజు ఒక స్వామీజీ వస్తే గ్రామస్తులంతా ఆయనకు మొక్కారు. ఊరిచివర మైదానంలో హోమం చేస్తాను. అది పూర్తికాగానే ఆకాశం బద్దలై నట్టు వర్షం కురుస్తుందన్నాడు. గ్రామస్తులందరినీ మైదానం దగ్గరకు చేరుకోమన్నాడు. ఆశ కొద్దీ అందరూ తరలివెళ్లారు. గ్రామంలో ఏ ఇంటిలోనూ ఒక్కరూ ఉండకూడదన్నది స్వామీజీ విధించిన షరతు. గ్రామస్తులంతా లెక్క చూసుకుంటే పదేళ్ల బాలుడు రాలేదని గుర్తించారు. అందరూ వాడికోసం గ్రామం వైపు చూస్తున్నారు.



బాలుడొస్తున్నాడు. చేతిలో గొడుగుతో. మిగతా గ్రామస్తులంతా వట్టి చేతులతో వస్తే ఒక్క ఆ బాలుడు మాత్రం హోమం తర్వాత జోరున వర్షం కుస్తుందని నమ్మాడు. స్వామీజీ చిరునవ్వు నవ్వాడు. అదీ నమ్మకమంటే అన్నాడు.

************

## పట్టిందల్లా బంగారం కావాలంటే...
## ఏం సాధిచాలన్న లక్ష్యంపై స్పష్టత వుండాలి

### ఓ స్వప్నం రావాలి

ఓ కోటీశ్వరుడు కావాలనో...ఓ గొప్ప సంఘసేవకునిగా గుర్తింపు పొందాలనో ఓ అద్భుతమైన వ్యక్తిగా రాణించాలనో...జనం జేజేలు పనికే లీడర్‌గా  అవతరించాలనో...ఓ స్వప్నం రావాలి.

'సాధారణంగా ఘన విజయాలన్నీ రెండుసార్లు ప్రాప్తిస్తాయి. మొదటిసారి కలలో...రెండోసారి దానికోసం తపించి శ్రమించాక నిజరూపంలో'.

గొప్ప విజయాలు సాధించిన విజేతలంతా చేప్పే రహస్యమిదే.

## కార్యాచరణకు ఉపక్రమించాలి



**క**లలను నిజం చేసుకోవాలంటే కార్యాచరణకు ఉపక్రమించాలి. లేకపోతే కలలు పగటి కలలుగానే మిగిలిపోతాయి. స్వప్నాలు సాక్షాత్కరించాలంటే కఠోర శ్రమ వుండాలి. మేధస్సుకు పదును పెట్టాలి. పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలి. నిశి రాత్రులలో ప్రపంచమంతా గాఢ సుషుప్తిలో మునిగి ఉన్నప్పుడు మీ గదిలో దీపం మాత్రం వెలుగుతుండాలి. మీరు మాత్రం మేలుకొనాలి.

**ఒ**క కోటీశ్వరుడు తను వుంటున్న వూరిలో ఎవరికీ లేనంత అద్భుతమైన అందమైన భవనాన్ని నిర్మించాలనుకున్నాడు. అనుకున్నదే తడవుగా దేశ విదేశాల నుంచి కోట్లు వెచ్చించి భవన నిర్మాణ సామగ్రిని రప్పించాడు. బాగా పేరున్న మేస్త్రీలను నియమించాడు. ఒక శుభ ముహూర్తాన్ని నిర్ణయించి నిర్మాణం ప్రారంభించమన్నాడు. కానీ ఒక్కరూ ముందుకు రాలేదు. కోటీశ్వరుడి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. 'నిర్మాణం మొదలు పెట్టమంటే ఒక్కరూ నోరు మెదపరేం' అని అడిగాడు. అందుకు మేస్త్రీలు నెమ్మదిగా అడిగారు.

'అయ్యా మీరు కలలు కంటున్న సౌధ నిర్మాణానికి ఒక ప్లాన్ ఏది? ప్లాన్ వుంటేనే కదా మేము మొదలు పెట్టేది?' అని.

అన్నీ సిద్ధం చేసినా ప్రణాళిక లేని ఆ పెద్దమనిషి నోరెళ్లబెట్టాడు.

**అందుకే...పట్టిందల్లా బంగారం కావాలంటే పటిష్ట ప్రణాళిక మీ చేతిలో వుండాలి.**

## కొత్త దారిలో నడిచెయ్...!

**చే**సిన పనే చేస్తూ కొత్త ఫలితం రావాలంటే వస్తుందా? ముమ్మాటికీ రానేరాదు. కొత్త విజయాలు సాధించాలంటే వినూత్నంగా ఆలోచించాలి. టెక్నాలజీ సహకారం తీసుకోవాలి. భవిష్యత్ దర్శనం చేయాలి. సమాజంలో అ వసరాలను గుర్తించి మార్కెట్ ఏ కోరుకుంటుందో గ్రహించగలగాలి.

- **శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాదుకు వందలాది విమానాలు వచ్చి పోయే భారీ విమాశ్రయం అవసరం వుందన్న ముందుచూపు వల్లే శ్రీ గ్రంథి మల్లికార్జునరావు ఈరోజున ఎందరికో రోల్ మోడల్‌గా నిలిచారు.**




- **ఈ పరుగుల జీవితంలో రెస్టారెంట్లకు, డిపార్ట్‌మెంట్ స్టోర్లకు వెళ్లే సమయం, తీరిక వుండదని గుర్తించి ఫుడ్ డెలివరీ యాప్ తీసుకు వచ్చిన స్విగ్గీ శ్రీ మాజేటి జగదీష్, నేటి తరానికి మార్గదర్శి.**

కొత్తగా ఆలోచించి, కొత్త దారిలో వెళితే ఆ రంగంలో ఆద్యులు మీరే. ఆ కిక్కే వేరబ్బా!

## ఆటంకాల నడ్డి విరిచెయ్

**ఒ**క పని ప్రారంభించాక...అవరోధాలు రాకుండా వుంటాయా? ఆటంకాలు లేకపోతే ఆ లక్ష్యాన్ని మీరే కాదు, చిన్న పిల్లవాడు సైతం ఛేదిస్తాడు. అనుభవాల ఆవలే అసలైన అమృతం సిద్ధంగా వుంటుంది. కొంతమంది ఆటంకాలకు భయపడి ఆసలు పనే ఆరంభించరు. మరి కొంతమంది ఆరంభించినా అవరోధం ఎదురు కాగానే తోక ముడుస్తారు. చాలా కొద్దిమంది మాత్రమే అన్ని ఆటంకాలను తట్టుకొని ముందుకు, మున్ముందుకు దూసుకెళతారు. వారే విజేతలుగా నిలుస్తారు. అపారమైన కీర్తి ప్రతిష్టలు సొంతం చేసుకుంటారు.



- నీటి కోసం ఇద్దరు యువకులు ఒక చోట బావి తవ్వడం ప్రారంభించారు. రోజులతరబడి వందల అడుగులు తవ్వినా నీటిజాడ లేదు. వారిలో ఒక యువకుడు నిరాశపడి..'ఇక చాలు. నేను తవ్వలేను వెళుతున్నా' అన్నాడు. కాస్త ఓపిక పట్టమని మరో రోజు ప్రయత్నిద్దామని రెండో యువకుడు అనాలని చూశాడు. కానీ మొదటి యువకుడు వినలేదు. నిష్క్రమించాడు. రెండో యువకుడు తన ప్రయత్నం కొనసాగించాడు. మరో పదడుగులు తవ్వాడో లేదో ఉవ్వెత్తున జలధార. ఆశావాది అ యిన ఆ యువకుడు ఆ నీటిలో ఆనంద నృత్యం చేశాడు.

## మీరే నెంబర్ వన్!

ఎవరెవరి గురించో ఎందుకు? మీకు మీరే తోపు. కాదంటారా? ఒక్కసారి ఆలోచించండి. పుట్టినప్పటినుంచి ఇప్పటిదాకా మీరెన్ని ఘనకార్యాలు సాధించారు? ఎన్ని మైలురాళ్లు దాటారు? ఎన్నిసార్లు ఫెయిల్యూర్స్ ఎదురైన నా 'చల్‌రా భాయ్' అంటూ ఎన్నిసార్లు ముందుకెళ్లారో గుర్తు చేసుకోండి. అంటే మీలో ఎంతో శక్తి సామర్థ్యాలున్నాయి. మీరు ఈ విషయాన్ని నమ్మితే చాలు.



ఒక ఇంట్లో 70 ఏళ్ల వృద్ధురాలు, కొడుకు, కోడలు, పదేళ్ల మనుమరాలు వుంటున్నారు. వారుండే ఇంటి ముందు పెద్ద రోడ్. విపరీతమైన వాహనాలతో రద్దీగా వుంటుంది. అందుకే రోజూ మనుమరాలు స్కూల్‌కి రెడీ అయ్యాక వృద్ధురాలు గేటు వద్దకు వచ్చి మనవరాలు రోడ్డు దాటేవరకు అక్కడే నిలబడుతుంది. ఒక రోజు అలాగే, కొడుకు, కోడలు ఉద్యోగాలకు వెళ్లిపోయారు. స్కూల్‌కు రెడీ అయిన మనవరాలు రోడ్డు దాటేంతవరకు చూడాలని నిల్చున్న వృద్ధురాలు, పాప రోడ్ మధ్యకు వెళ్లేసరికి ఎదురుగా వేగంగా ఒక కారు రావడాన్ని చూసింది. ఆ కారు ఎంత వేగంగా వస్తున్నదంటే మరికొద్ది క్షణాల్లో పాపను ఢీకొట్టడం ఖాయం. ఇక వృద్ధురాలు తక్షణం రోడ్డు మధ్యకు పరుగెత్తి పాపకు, కారుకు మధ్య చేయి అడ్డుపెట్టింది.

రోడ్డుపై వెళ్లేవారంతా ఊపిరి బిగబట్టి చూస్తున్నారు. ఎలాంటి దృశ్యాన్ని చూడాల్సి వస్తుందోనని.

ఆశ్చర్యం.. టైరుకింద వృద్ధురాలు చేయి బలంగా నిలువరించడంతో కారు ఆగిపోయింది.

పాప క్షేమంగా వుంది.

అందరూ వృద్ధురాలిని అభినందిస్తుంటే...ఆమె మాత్రం దోసిట్లో తల పెట్టుకొని బావురుమంది.

'మనవరాలు క్షేమంగా ఉంది కదా...ఎందుకీ దుఃఖం' అని అందరూ అడిగితే అప్పుడు వృద్ధురాలు ప్రశాంత వదనంతో ఇలా అంది.

"నేను ఏడుస్తున్నది అందుకు కాదు. వేగంగా వస్తున్న కారును కూడా ఆపగలిగేశక్తి నాలో వుందని 70 ఏళ్ల పాటు నేను గుర్తించలేక పోయినందుకు. యుక్త వయస్సులోనే గుర్తిస్తే ఎన్ని అద్భుత విజయాలు సాధించగలిగే దాన్నో.." అంది.

నిజమే కదా. మీ శక్తిని మీరు తెలుసుకుంటే 2025లో మీరు కోరుకున్న విజయాలు సాధించగలుగుతారు. అప్పుడు మీరు పట్టిందల్లా బంగారం ఎందుకు కాదు?

# 50 కార్యక్రమాలతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన

# ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్



Vn.డైమండ్ స్టార్
కెసిజిఎఫ్
**ఇరుకుల్ల రామకృష్ణ**

**పదవి వచ్చాక సన్నద్ధం అవుతారు కొందరు. పదవి కోసం ముందే సన్నద్ధం అవుతారు చాలా కొద్ది మంది. అలాంటి అరుదైన విసిఐ అగ్రనేత ఇరుకుల్ల రామకృష్ణ. తాను పదవి చేపట్టగానే అమలు చేసేందుకు ఆర్నెళ్ల ముందు నుంచే కసరత్తు చేసి 50 కార్యక్రమాలతో మనముందుకొచ్చారు. సేవకే తన తొలి ప్రాధాన్యమంటూ చార్జి టేకింగ్ నాడే మానసిక దివ్యాంగుల సేవలకు ఒక వాహనాన్ని సమకూర్చి చెప్పింది చేస్తానని నిరూపించుకున్నారు.**

“ ఇరుకుల్ల రామకృష్ణ జీవితం ఆర్యవైశ్య సంఘాలతో ముడిపడివుంది. ఇ.ఆర్.కె. ప్రయాణం నిత్యాన్నదాన సత్రాలను కళకళ లాడిస్తోంది. రామకృష్ణ భాగస్వామ్యం వాసవి సేవా ఉద్యమానికి కొత్త కాంతి తీసుకువచ్చింది. పట్టుమని రెండు పదుల వయస్సులో ఇరుకుల్లను షిరిడీ క్షేత్రంలోని సాయి అన్నపూర్ణ ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం కోశాధికారి పదవి వరించింది. అప్పుడే నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. అక్కడినుంచి ఎదిగిన ఇరుకుల్ల రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజనసంఘం ఉపాధ్యక్షులుగా సేవలందించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజనసంఘం అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు. ఈ హెూదాల్లో ఆయన తెలుగు రాష్ట్రాలు నలుమూలలా విస్తృతంగా పర్యటించారు. ఆర్యవైశ్య నేతలు, రాజకీయ, వ్యాపార, వృత్తి రంగాలల్లోని ఆర్యవైశ్య ప్రముఖులతో ఇరుకుల్ల రామకృష్ణకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఆర్యవైశ్య ప్రముఖులను ఎవరు ఎంత హెూదాలో ఉన్నా అపాయింట్‌మెంట్ లేకుండా చొరవగా ‘అన్నా’ అంటూ కలువగలిగే సాన్నిహిత్యం ఇరుకుల్ల సొంతం.

పుణ్యక్షేత్రాలలో దర్శనాలు పూర్తయ్యాక ఆర్యవైశ్యులు తిరుగు ప్రయాణానికి ముందు మంచి భోజనం కోసం అడుగు పెట్టే ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రాలతో ఇరుకుల్ల రామకృష్ణకు అవినాభావ సంబంధాలున్నాయి. యాదగిరిగుట్ట నుంచి ప్రారంభించిన కీసరగుట్ట, కొండగట్టు, కాణిపాకం వరకు ఎన్నో దైవ క్షేత్రాలలో మన ఆర్యవైశ్యులకు నిత్యాన్నదానాల వెనుక రామకృష్ణ అవిరళ కృషి వుంది. ప్రస్తుతం తెలంగాణలోని ప్రసిద్ధ తీర్థస్థలం యాదాద్రిలో ఇరుకుల్ల రామకృష్ణ రూ. 5కోట్ల స్థలం, రూ. 2కోట్ల విరాళాలు, సమకూర్చి నిర్మించిన వాసవి నిత్యాన్నదాన సత్రం ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. కీసరగుట్ట, కాణిపాకం, నిత్యాన్నదాన సత్రాల నిర్వహణలో పాలు పంచుకుంటున్నారు.

## వాసవి సేవా ఉద్యమంలో పాతికేళ్ల ప్రస్థానం

సరిగ్గా 24 ఏళ్ల కిందట ఒకపక్క ఆర్యవైశ్య సంఘాలలో చురుకైన పాత్ర వహిస్తూ, ఆర్యవైశ్య సభ్యులు సమాజ సేవ చేస్తున్న మరో సంస్థ వాసవిక్లబ్స్ వైపు ఇరుకుల్ల రామకృష్ణ దృష్టి సారించారు.

| | | | |
|---|---|---|---|
| 2000 | సం॥లో | : | వాసవిక్లబ్ భువనగిరి సభ్యునిగా అడుగు పెట్టారు |
| 2007 | సం॥లో | : | క్లబ్ కార్యవర్గ సభ్యునిగా |
| 2009 | సం॥లో | : | క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు |
| 2010 | సం॥లో | : | జిల్లా డిప్యూటీ గవర్నర్ (అడ్మినిస్ట్రేషన్) |
| 2011 | సం॥లో | : | ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ |
| 2012-2013 | సం॥లో | : | రెండేళ్ల పాటు మళ్లీ డిప్యూటీ గవర్నర్ (అడ్మినిస్ట్రేషన్) చేసారు. |
| 2014 | సం॥లో | : | వి104ఎ జిల్లా గవర్నర్‌గా సేవలందించారు. |
| 2015 | సం॥లో | : | ఐ.ఇ.సి.లోకి ఇంటర్నేషనల్ డైరెక్టర్‌గా ప్రవేశం. ఆతర్వాత అడిషనల్ ట్రెజరర్‌గా సేవలందించారు. |
| 2019 | సం॥లో | : | ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్‌గా ప్రమోషన్ పొందారు |
| 2020-2021 | సం॥లో | : | ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ |
| 2022 | సం॥లో | : | ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందించారు. ఆ తర్వాత సంవత్సరం ఇంటర్నేషనల్ హెడ్‌బోర్డులోకి ప్రవేశించారు. |
| 2023 | సం॥లో | : | ఇంటర్నేషనల్ సెక్రెటరీ |
| 2024 | సం॥లో | : | ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ |
| 2025 | సం॥లో | : | 24 ఏళ్ల కృషి తర్వాత ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. |

## హోస్ట్ చేయడంలో బెస్ట్

పదవులు పొందడం, ప్రివిలేజెస్ ఆస్వాదించడం ఇరుకుల్ల రామకృష్ణ అభిమతం కాదు. ఏ పదవిలో ఉన్నా ఆ సంవత్సరం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌కు సపోర్ట్‌గా నిలిచి...వి.సి.ఐ. కీలక సమావేశాలను హోస్ట్ చేయడమో లేదా ఉన్నత పదవిలో సేవ లందివ్వడమో ఇ.ఆర్.కె.కు పరిపాటి.

| | | |
|---|---|---|
| 2013 సం॥లో | : | ఐకాన్ కన్వెన్షన్ ఛైర్మన్ |
| 2019 సం॥లో | : | మిడ్‌కాన్ సదస్సు హోస్ట్ |
| 2022 సం॥లో | : | ఐ.జి.బి. హోస్ట్‌గా |
| 2022 సం॥లో | : | ఐకాన్ కో ఛైర్మన్‌గా వ్యవహరించారు. |



అంతకుముందు 2009లో తిరుపతిలో ఐ.ఇ.సి. హోస్ట్ చేయడంతో పాటు కేబినెట్ సమావేశాలు ఒ.బి.టి.ఎస్ ట్రైనింగ్స్‌ను హోస్ట్ చేశారు.

- 2015లో వి.సి.ఐ. అధికారిక మాసపత్రిక వాసవి న్యూస్‌ను తెలుగు, తమిళ భాషల్లో తీసుకురావాలన్న నిర్ణయం జరిగినప్పుడు ఇరుకుల్ల రామకృష్ణ పూనుకొని ఢిల్లీ స్థాయిలో జరుగవలసిన టైటిల్ రిజిస్ట్రేషన్‌ను స్వల్ప సమయంలో పూర్తి చేయించి అగ్రనేతల ప్రశంసలు పొందారు.

కోవిడ్ విపత్కర సమయంలో వీధుల్లో పిట్ట, పురుగు కన్పించని భయానక వాతావరణంలో భువనగిరిలో ఇంటింటికీ తిరిగి నిత్యావసరాలు అందించారు. ప్రాణాపాయంలో ఉన్నవారికి ఆక్సిజన్ సిలిండర్లు, ప్లాస్మా, ఆస్పత్రిలో బెడ్స్ సమకూర్చి స్థానికుల హృదయాల్లో నిలిచిపోయారు.

- సామాజికవేత్త ముసుగులో కంచ ఐలయ్య వైశ్య జాతిపై విషం చిమ్మినప్పుడు ఇరుకుల్ల రామకృష్ణ వందలాదిమందిని ఢిల్లీ తీసుకువెళ్లి ధర్నా చేశారు. ఈ దురంతాన్ని జాతీయ మీడియా దృష్టికి తీసుకెళ్లారు.

వృత్తి రీత్యా రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో వున్న ఇరుకుల్ల రామకృష్ణ 10 జూన్ 1978లో జన్మించారు. తల్లిదండ్రులు కీ॥శే॥ ఇరుకుల్ల సాంబయ్య, శ్రీమతి ఆండాళ్లు. రామకృష్ణకు 12 మే 1999లో వివాహమైంది. ఆయన అర్ధాంగి శ్రీమతి ఇరుకుల్ల మమత. ఈ దంపతులకు ముగ్గురు కుమారులు. సాయిగణేష్, శ్రీ మణికంఠ, షణ్ముఖ. తనకు కుమార్తెలు లేరనేమోగాని ఆడబిడ్డలపై మమకారంతో 2025లో ఆయన పుట్టినరోజున గ్రామీణ విద్యార్థినులకు గొప్ప సేవాకార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు.

ఆజానుబాహుడైన ఇరుకుల్ల రామకృష్ణ ఆలోచనలు అంతే ఎత్తులో వుంటాయి. ఏ సేవా కార్యక్రమమైనా నిధులకు ఆటంకం లేదంటారు. తనకున్న పరపతితో ఎంతైనా సమకూర్చగలనన్న ధీమా వ్యక్తం చేస్తారు. ఈ విశ్వాసంతో 2025 సంవత్సరంలో కోట్లాది రూపాయల విలువైన సేవాకార్యక్రమాలు, సంస్థాగత కార్యక్రమాల అమలుకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.

రానున్న సంవత్సరంలో మీ అందరి సహకారంతో, అగ్రనేతల ఆశీస్సులతో వి.సి.ఐ.కి సరికొత్త వైభవం తెచ్చేందుకు సమాయత్తమయ్యారు.

# దశాబ్దిన్నర సేవలతో కీలక స్థానం!



వాసవియన్
విద్యాసంకల్ప కె.సి.జి.ఎఫ్
## గార్లపాటి శ్రీనివాసులు

మిడ్‌కాన్, కె.సి.జి.ఎఫ్. నైట్స్ నిర్వహణలో వాసవియన్ల దృష్టిని ఆకర్షించిన వాసవియన్, విద్యాసంకల్ప, కె.సి.జి.ఎఫ్. గార్లపాటి శ్రీనివాసులు 2025 సంవత్సరానికి ఇంటర్నేషనల్ సెక్రటరీ (అడ్మినిస్ట్రేషన్)గా నామినేట్ అయ్యారు. సాంకేతికంగా చూస్తే గార్లపాటి శ్రీనివాసులుకి 20ఏళ్ల నుంచి,చురుకైన పాత్ర రీత్యా చూస్తే దాదాపు 15ఏళ్ల నుంచి వాసవిక్లబ్స్‌తో అనుబంధం వుంది.

- 2003 సం॥లో వాసవిక్లబ్ హంటర్ రోడ్-వరంగల్‌లో సభ్యత్వం
- 2010 సం॥లో వాసవిక్లబ్ కె.సి.జి.ఎఫ్., వరంగల్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్
- ఆ తర్వాత ఐదేళ్లపాటు జిల్లా స్థాయిలో వివిధ పదవులు నిర్వహించారు.
- 2015 సం॥లో వి101ఎ జిల్లా గవర్నర్‌గా సేవలందించారు.
- 2016 సం॥లో ఇంటర్నేషనల్ డైరెక్టర్
- 2017 సం॥లో ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్
- 2018 సం॥లో ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ
- 2019 సం॥లో ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ (రెండోసారి)
- 2021 సం॥లో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్
- 2022 సం॥లో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్
- 2023 సం॥లో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ (రెండోసారి)
- 2024 సం॥లో ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) గా సేవలందించి...ఈ పదవులలో చేసిన సేవలకు గుర్తింపుగా 2025 ఇటర్నేషనల్ సెక్రటరీ (అడ్మినిస్ట్రేషన్)గా నియమితులయ్యారు.

**ఇంటర్నేషనల్ సెక్రటరీ అడ్మినిస్ట్రేషన్**

### ఇతర సంస్థలలోనూ సేవలు

వరంగల్‌లో సిల్వర్, గోల్డ్ వ్యాపారంలో ఉన్న గార్లపాటి శ్రీనివాసులు ఇతర సంస్థలలోనూ సేవలందించి గుర్తింపు పొందారు. రోటరీ క్లబ్‌లో అసిస్టెంట్ గవర్నర్ హోదాకు చేరుకున్న గార్లపాటి బులియన్ వర్తక సంఘాల్లో చురుగా వున్నారు.

- తెలంగాణ వెండి, బంగారు వర్తక సంఘం-వరంగల్ ప్రాంతీయ కార్యదర్శిగా సేవలందించారు.
- వరంగల్ బులియన్, జ్యువెల్లరీ, డైమండ్ మర్చంట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

ఈ హోదాలో వరంగల్‌లో వర్తకసంఘం రూ.15కోట్ల వ్యయంతో నిర్మించిన కన్వెన్షన్ హాలు-గోల్డెన్ గార్డెన్ నిర్మాణ బాధ్యతలను గార్లపాటి శ్రీనివాసులు స్వయంగా పర్యవేక్షించారు.

### వి.సి.ఐ. కార్యక్రమాలకు ఆతిథ్యం

గార్లపాటి శ్రీనివాసులు వి.సి.ఐ. కార్యక్రమాలు వరంగల్‌లో హోస్ట్ చేసేందుకు ఎప్పుడూ ముందుంటారు.

- 2016 సం॥లో-మిడ్‌కాన్ హోస్ట్
- 2022 సం॥లో-మిడ్‌కాన్ హోస్ట్
- 2024 సం॥లో-కె.సి.జి.ఎఫ్.నైట్ హోస్ట్ చేశారు.

గార్లపాటి శ్రీనివాసులు సతీమణి శ్రీలత. ఈ దంపతులకు ఒక కుమార్తె, ఒక కుమారుడు. కుమారుడు నితిన్ వ్యాపారంలో తండ్రికి సహాయ సహకారాలు అందిస్తున్నారు.

# పాతికేళ్ల కృషితో రెండో అత్యున్నత స్థానానికి

**GIVE BACK TO SOCIETY**

సమాజానికి తిరిగి ఇవ్వు అని అర్థం.


అంటే నువ్వు పుట్టి పెరిగి ఇంతటివాడవు కావడానికి సమాజం ఎంతో చేసింది కాబట్టి సమాజం రుణం తీర్చుకోవడానికి నీకు ఏది వీలవుతుందో అది తిరిగి ఇవ్వాలి.

ధనం...విజ్ఞానం...సమయం.

ఈ ఆలోచన, ఈ దృక్పథం, ఈ స్ఫూర్తి, మనిషిని ఉన్నతంగా చేస్తాయి. ఉన్నతాశయాల వైపు నడిపిస్తాయి.

ఈ దృక్పథమే వాసవియన్ శిద్దా సూర్యప్రకాశరావును నడిపిస్తోంది. నిత్య ఉత్తేజాన్ని ఇస్తోంది. ఒకపక్క వ్యాపారంలో తలమునకలుగా ఉన్నా...సమాజసేవలో తరింపజేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ఒంగోలు పట్టణంలో శిద్దా కుటుంబం గ్రానైట్ వ్యాపారంలో వుంది. వారి ఉత్పత్తి యాపిల్ గ్రానైట్‌కి దేశవిదేశాల్లో ఎంతో పేరుంది. పెద్దన్నగారితో కలిసి శిద్దా సూర్యప్రకాశరావు ఈ వ్యాపారంలో నిత్యం నిముషం తీరిక లేకుండా వుంటారు.



**ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్**

**వాసవియన్ సౌభాగ్య సేవాసంకల్ప కె.సి.జి.ఎఫ్**

**Vn.శిద్దా వెంకట సూర్యప్రకాశరావు**

**అయితేనేం?**

ఒకపక్క ఆర్జిస్తూనే...మరోపక్క సమాజానికి తిరిగి ఇవ్వాలన్న దృక్పథమే ఆయన దగ్గరకు వచ్చి అడిగిన వారికి లేదనకుండా విరాళాలు అందిస్తోంది. తానిచ్చిన దానితో కలిపి ఓ దేవాలయమో, ఓ కల్యాణమండపమో, ఓ కమ్యూనిటీ హాలో రూపు దాలిస్తే శిద్దా సూర్యప్రకాశరావుకు ఎనలేని తృప్తి.

ఈ స్ఫూర్తితోనే పాతికేళ్ల కిందట శిద్దా వాసవిక్లబ్‌లోకి అడుగుపెట్టారు. వి205ఎ జిల్లాలోని వాసవిక్లబ్ ఒంగోలు వాసవియన్‌గా ఆయన జన్మస్థానం. అక్కడినుంచి ఆయన నిరంతర సేవా ప్రస్థానం ప్రారంభమైంది.

- 2001-02-03 సం॥ల్లో : వాసవిక్లబ్ ఒంగోలు చార్టర్ ప్రెసిడెంట్.
- 2005-06 సం॥లో : డిప్యూటీ గవర్నర్
- 2006-07 సం॥లో : నేషనల్ కోఆర్డినేటర్
- 2009 సం॥లో : ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్
- 2010 సం॥లో : జిల్లా గవర్నర్

ఆపై వి.సి.ఐ. విధాన మండలి ఐ.ఇ.సి.లో ప్రవేశించారు.

- ఇంటర్నేషనల్ డైరెక్టర్
- ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ
- ఇంటర్నేషనల్ వైస్-ప్రెసిడెంట్ మల్టిపుల్
- ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్
- ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందించారు. 2024లో వి.సి.ఐ. హెడ్‌బోర్డ్‌లోకి ప్రవేశించారు. ఇంటర్నేషనల్ ట్రెజరర్‌గా సేవలందించారు. దాదాపు రెండున్నర దశాబ్దాల సేవలో వి.సి.ఐ. అగ్రనేతల నుంచి సాధారణ వాసవియన్ల మనసు చూరగొని
- 2025 సంవత్సరానికి వి.సి.ఐ. వ్యవస్థలో రెండో అత్యున్నత స్థానమైన ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఇప్పటివరకు సమాజసేవకు తన ధనాన్ని ధారాళంగా వితరణ చేసిన శిద్దా సూర్యప్రకాశరావు వ్యాపారాన్ని సోదరులకు, అప్పగించి తన పూర్తి సమయాన్ని, అనుభవాన్ని వాసవి ఉద్యమానికి అందించేందుకు ఉపక్రమించారు.

పిరమిడ్ ధ్యాన సంస్కృతిని ప్రీతిపాత్రంగా భావించే శిద్దా తన దశాబ్దాల ధ్యానఫలం కారణంగా ఎప్పుడూ ప్రశాంతంగా కనిపిస్తారు. ఎంతటి భారీ కార్యక్రమాన్నయినా సునాయాసంగా నడిపించేస్తారు. వాసవి సేవా ఉద్యమంలో తన నాయకత్వ పటిమతో ఒక కొత్తదనాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆయన సతీమణి శ్రీమతి జయశ్రీ ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు.

### ఊరూరా తిరుగుతా..

దేశంలో ఎన్ని స్వచ్ఛంద సేవాసంస్థలున్నా వాటిలో అంకితభావం గల సభ్యులు, సంస్థాగత క్రమశిక్షణ, సేవాకార్యక్రమాల నిర్వహణలో వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్‌దే అగ్రాసనమని విశ్వసించే శిద్దా సూర్యప్రకాశరావు 2025లో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఊరూరా తిరుగుతా నంటున్నారు. ప్రతి వాసవియన్‌ని, ఆర్యవైశ్యులని కలుస్తానంటున్నారు. క్షేత్రస్థాయి అవసరాలను మరింత లోతుగా అర్థం చేసుకుంటానంటున్నారు. వాసవి సేవా ఉద్యమాన్ని కొత్త ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రచించుకుంటున్నారు.



ఎదురుదెబ్బ తగిలితే జీవితం ఏదో నేర్పుతున్నదని అర్థం.

# దాన ధర్మాలకు చిరునామా



వాసవియన్
విద్యాసంకల్ప కె.సి.జి.ఎఫ్
**బోడా సాయి సూర్యప్రకాష్**

సేవ, దానధర్మాలు చేసే కుటుంబంలో పుట్టడం అదృష్టం. ఆ అలవాటు చిన్నప్పటినుంచి అబ్బడం మరో అదృష్టం. వాసవియన్, జె.సి.ఐ, లయన్స్, రోటరీక్లబ్స్‌తో పాటు వాసవిక్లబ్స్‌కి విరాళాలు ఇవ్వడం, సేవాకార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించడం బోడా సూర్యప్రకాష్‌కి గత రెండు దశాబ్దాలనుంచి అలవాటుగా మారింది. అదే అలవాటు ఆయనకు వి.సి.ఐ. వ్యవస్థలో అగ్రస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చింది.

### వాసవిసేవా ఉద్యమంలో...

- 2000 సం॥లో – వాసవి క్లబ్ రాజమండ్రిలో చార్టర్ మెంబర్
- 2006 సం॥లో – నేషనల్ కాన్ఫరెన్స్ చైర్మన్
- 2010 సం॥లో – ఐకాన్ చైర్మన్
- 2012 సం॥లో – వాసవిక్లబ్ కె.సి.జి.ఎఫ్ రాక్ కపుల్స్ క్లబ్ స్థాపన
- 2013 సం॥లో – రీజియన్ చైర్మన్
- 2014 నుంచి 2017 వరకు ఐపిసి, కేబినెట్ సెక్రెటరీ, డిస్ట్రిక్ట్ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్ (రెండు సార్లు)
- 2019 – డిస్ట్రిక్ గవర్నర్
- 2020–21 ఇంటర్నేషనల్ డైరెక్టర్
- 2022 ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్
- 2023 ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ
- 2024 ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్

**ఇంటర్నేషనల్ సెక్రెటరీ- (సర్వీస్ యాక్టివిటీస్)**

### సమస్యా పరిష్కర్త

బోడా సాయి సూర్యప్రకాష్‌కి సమస్యలను ఇట్టే పరిష్కరించగల నేర్పు వుందని చెబుతారు. జిల్లాలో ఎవరు ఎంతటి జటిల సమస్యతో వెళ్లినా ఎవరినీ నొప్పించకుండా పరిష్కారం చూపుతారు. అదేసమయంలో "మీ ఇంటిలో సంతోష సమయాల్లో, వేడుకలకు నన్ను పిలవకపోయినా ఫర్వాలేదు. మీకు ఏ కష్టం వచ్చినా నన్ను గుర్తుపెట్టుకోండి" అంటారు.

### వ్యక్తిగత వివరాలు

బోడా సాయి సూర్యప్రకాష్ రాజమండ్రిలో బోంబే డైయింగ్ షోరూమ్ అధినేత. తిరుపతిలో ఒక బాటిలింగ్ కంపెనీకి, హైదరాబాద్‌లో రాక్‌వెల్ ఇంటర్నేషనల్ స్కూల్‌కి డైరెక్టర్‌గా వున్నారు.

ఆయన అర్ధాంగి శ్రీమతి (అనిత) శారద. ఈ దంపతులకు కుమారుడు, కుమార్తె. కుమారుడు సాత్విక్‌కు ఇటీవలనే పెళ్లి చేసారు. ఆపై లోకకళ్యాణం కోసం ఇంటర్నేషనల్ సెక్రటరీ పదవి చేపట్టారు.

# జమా ఖర్చుల పోస్టులో బహుముఖ ప్రజ్ఞాశాలి



వాసవియన్
విద్యాసంకల్ప కె.సి.జి.ఎఫ్
**ఎస్. సుజాతా రమేష్‌బాబు**

వాసవియన్‌గా దశాబ్దిన్నర అనుభవం, రొటేరి యన్‌గా పుష్కరకాల ప్రయాణం, తమిళనాడు ఆర్యవైశ్య మహాసభలో సేవా ప్రస్థానం, మోటివేషనల్ స్పీకర్, కార్పొరేట్ ట్రైనర్, రచయిత్రి, సోషల్ ఈవెంట్ మేనేజర్, యాంకరర్, తమ సొంత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్...ఇవన్నీ వేర్వేరు వ్యక్తుల హోదాలనుకుంటే పొరబడినట్లే. ఇన్ని పాత్రలు పోషించే బహుముఖ ప్రజ్ఞాశాలి తమిళనాడుకు చెందిన వాసవియన్ విద్యాసంకల్ప కె.సి.జి.ఎఫ్. ఎస్. సుజాతా రమేష్‌బాబు. 2025 సంవత్సరానికి ఇంటర్నేషన ల్ ట్రెజరర్‌గా నియమితులయ్యారు.

వాసవియన్ సుజాతా రమేష్‌బాబు 2009లో భర్త డాక్టర్ ఎస్. రమేష్‌బాబు సతీమణిగా వాసవి క్లబ్ 2స్టార్ ఎలైట్ చెన్నై క్లబ్ లో చేరారు. 2015 వరకు అదే హోదాలో క్లబ్ కార్యకలా పాల్లో పాల్గొన్నారు.

- 2015 సం॥లో : క్లబ్ ప్రెసిడెంట్
- 2016 సం॥లో : జెడ్.సి.
- 2017 సం॥లో : ఆర్.సి.
- 2018 సం॥లో : వి502ఎ జిల్లా గవర్నర్
- 2019 సం॥లో : ఇంటర్నేషనల్ డైరెక్టర్
- 2020 సం॥లో : ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్
- 2021,22 సం.లలో: ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ
- 2023 సం॥లో : ఇంటర్నేషనల్ వైస్–ప్రెసిడెంట్ (మల్టిపుల్)
- 2024 సం॥లో : ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్
- 2024 (మిడ్‌కాన్): ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్)

**ఇంటర్నేషనల్ ట్రెజరర్**

### ప్రతిభకు గుర్తింపు


వివిధ సంఘాలు వేదికలపై చూపిన ప్రతిభ, చేసిన సేవలకు గుర్తింపుగా సుజాతా రమేష్ బాబును ఎన్నో పురస్కారాలు వరించాయి.

- ఇండియన్ అచీవర్స్ అవార్డ్ ఫర్ హెల్త్ ఎక్సలెన్స్
- కె.టి.సి.టి. నుంచి వనిత కిశోరం బిరుదు
- ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నుంచి 'వాహ్' అవార్డు
- జెమిని టి.వి. గేమ్ షోలో తన అత్తగారితో కలిసి విలువైన బహుమతులు గెలుచుకున్నారు.

### ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో సేవలు

సుజాతా రమేష్‌బాబు భర్త డా॥ఎస్. రమేష్‌బాబు ఆర్థోపెడిక్ సర్జన్. చెన్నయ్‌లోని కోడంబాకంలో స్పాట్ హాస్పిటల్ నిర్వ హిస్తున్నారు. సుజాత రమేష్‌బాబు ఈ హస్పిటల్ ఎం.డి.గా అడ్మినిస్ట్రేషన్ మరియు హెచ్.ఆర్. బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు సంతానం. భర్త, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వల్లనే తాను సామాజిక సేవాకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనగలుగు తున్నానని ఇంటర్నేషనల్ ట్రెజరర్ సుజాతా రమేష్‌బాబు అన్నారు.

# మురళీకృష్ణ భుజాన NRI క్లబ్‌ల (అ)జెండా



**విదేశాల్లో స్థిరపడితే...స్వదేశం వైపు చూసే వారే అరుదు. ఒకవేళ వచ్చినా...బంధు మిత్రులను కలిసి, తీర్థ స్థలాలను సందర్శించి వెళ్లేవారే ఎక్కువ. ఇది సహజం. కానీ, ఇరవయ్యేళ్లుగా ఒక సంపన్న దేశంలో స్థిరపడినా మాతృదేశంపై మమకారం చూపేవారు అరుదు. నూకల మురళీకృష్ణ ఈ అరుదైన కోవలోకే వస్తారు. దుబాయిలో ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడిన మురళీకృష్ణ వాసవియన్‌గా అక్కడ వాసవిక్లబ్ జెండా పాతడమే కాకుండా సొంతభూమికి కొంత మేలు చేసేందుకు నడుం బిగించారు.**

### అదెలా అంటే...

నూకల మురళీకృష్ణ సొంత వూరు కడపజిల్లా పోరుమామిళ్ల. తండ్రి బంగారం వ్యాపారి. (2021లో స్వర్గస్తులయ్యారు). పులివెందులలో డిగ్రీ చదువుకున్న మురళీకృష్ణ హైదరాబాద్‌లో ఎం.సి.ఎ. చేశారు.ఆ తర్వాత 2002లో దుబాయి వెళ్లి సాధారణంగా ఏదైనా ఒక ప్రైవేటు సంస్థలో చేరిపోతారు. కానీ మురళీకృష్ణ దుబాయి ప్రభుత్వ ఎలక్ట్రిసిటీ-వాటర్ అథారిటీలో ఉద్యోగం సాధించారు. ఇప్పుడాయన దుబాయి ప్రభుత్వంలో ఐ.టి ప్రొఫెషనల్. తన సేవలతో డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరు తెచ్చుకున్నారు.

### తొమ్మిదేళ్ల అనుబంధం?

విదేశాలలో మంచి ఉద్యోగంలో కుదురుకున్న మురళీకృష్ణకు మాతృభూమి పై మనసు లాగుతూనే వుంది. 2015లో వాసవియన్ గంపా నాగేశ్వరరావు అంతర్జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వాసవియన్ల బృందం దుబాయ్ టూర్ వెళ్లింది. ఆ బృందంలో ఇప్పటి అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ కూడా వున్నారు. ఈ బృందాన్ని మురళీకృష్ణ కలిశారు. అప్పుడు దుబాయిలో వాసవి క్లబ్ పెడితే బాగుంటుందన్న ఆలోచనా బీజం మురళీకృష్ణలో పడింది. కానీ దుబాయిలో ఒక అసోసియేషన్ పెట్టాలన్నా, ఒక సంఘం నెలకొల్పాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్స్ వుండాలి.

దుబాయిలో అప్పుడు 450 తెలుగు కుటుంబాలుండేవి. ముందు ప్రభుత్వ లైసెన్స్‌తో తెలుగు అసోసియేషన్‌ను మురళీకృష్ణ ఏర్పాటు చేశారు.

కానీ ఆయన మనసు మాత్రం వాసవిక్లబ్ పతాకాన్ని ఎగురవేయాలని తహతహలాడుతోంది. చివరికి అన్ని అనుమతులు పొంది 2020లో దుబాయి గడ్డపై వాసవిక్లబ్స్‌ను మురళీకృష్ణ నెలకొల్పారు. ఆయన మనసు ఆనందంతో ఉప్పొంగింది.

### అప్పటి నుంచి ఇప్పటిదాకా...

ఈ నాలుగైదేళ్ల నుంచి ఆయన వాసవిక్లబ్ జెండాను మోస్తూనే ఉన్నారు. ఆర్యవైశ్యులతో కలిసి వాసవిక్లబ్ మాత జయంతి, కార్తీక మాసంలో వనభోజ నాలు వంటి కార్యక్రమాలు చేస్తూ ఫెలోషిప్‌ను నిలబెడుతూ వచ్చారు. 2024 చివరిలో మురళీకృష్ణకు 2025 ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకు ల్ల రామకృష్ణ నుంచి పిలుపు వచ్చింది.

"అన్నా దుబాయిలో ఇంతకాలం వాసవిక్లబ్ పతాకాన్ని రెపరెపలాడిం చావు. ఈ సంవత్సరం పెద్ద బాధ్యత తీసుకోవాలి" అన్నారు ఇరుకుల్ల. మొదటినుంచి నాయకత్వ లక్షణాలు ఇనుమడించుకున్న మురళీకృష్ణ 'తప్ప కుండా అన్నా' అంటూ ముందుకొచ్చారు. ఇరుకుల్ల రామకృష్ణ ఆలోచనలు కాస్త పెద్దగానే వుంటాయి. నిజంగా మురళీకృష్ణకు పెద్ద బాధ్యత పెట్టారు. విదేశాల్లో వున్న వాసవిక్లబ్‌లన్నింటినీ ఒకే తాటిమీదకు తీసుకొచ్చి పూర్తి ఎన్.ఆర్.ఐ. క్లబ్‌లతో వి601ఎ అనే కొత్త జిల్లాను తీసుకువచ్చారు. దానికి ఆకుల మురళీకృష్ణను గవర్నర్‌ను చేశారు. మదురై ఐకాన్‌లో వేలాది వాసవియన్ల సమక్షంలో చార్టర్ గవర్నర్‌గా ప్రమాణం చేస్తుంటే మురళీకృష్ణ మనసు ఆనందంతో ఉప్పొం గింది. భుజాలపై పెద్ద బాధ్యత అనీ అర్థమైంది. ఆక్షణంలోనే 2025లో తానేం చేయాలో మనసులోనే నిర్ణయం తీసుకున్నారు.



సతీమణి కవిత, ఇద్దరు కుమార్తెలతో..

### బ్లూ ప్రింట్ రెడీ

2025లో చేయాల్సిన కార్యాచరణపై మురళీకృష్ణ స్పష్టతతో వున్నారు.

- తొలిలక్ష్యం...దుబాయిలో 7 ఎమిరేట్స్ వున్నాయి. మార్చిలోపు ఏడు ఎమిరేట్స్‌లోనూ వాసవిక్లబ్స్ ప్రారంభించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.
- అలాగే, ఇండియాలో ఏ వాసవిక్లబ్ అయినా ఎన్.ఆర్.ఐ.లతో ఒక అబ్రాడ్ క్లబ్‌ను స్పాన్సర్ చేస్తే తాను స్వయంగా రూ. 20వేలు ఇస్తానని మురళీకృష్ణ ప్రకటించారు.
- మూడో లక్ష్యం వి.సి.ఐ. పేద విద్యార్థులకు పంపిణీ చేసే లక్ష నోట్ బుక్స్‌కు తోడుగా మరో లక్ష నోట్‌బుక్స్‌ను కూడా విద్యార్థులకు ఇచ్చేందుకు కావలసిన సమారు రూ. 20లక్షలు దుబాయిలో దాతలనుంచి సేకరించాలని సంకల్పించారు.

### ముచ్చటైన కుటుంబం

మురళీకృష్ణ సతీమణి శ్రీమతి కవిత. ఆమె ఎం.బి.ఎ. గ్రాడ్యుయేట్. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్దమ్మాయి దివ్య సంప్రీతి. ట్వల్త్ గ్రేడ్, చిన్న మ్మాయి ప్రశాంతి నైన్త్ గ్రేడ్ చదువు తున్నారు.

కొత్త సంవత్సరంలో ఇరుకుల్ల రామకృష్ణ సేవా కార్యక్రమాల్లో మమేకం కావడంతో పాటు మురళీకృష్ణ మరో శుభవార్త కోసం ఎదురుచూస్తున్నారు. దుబాయి ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే 'ప్రతిష్ఠాత్మక గవర్నమెంట్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్' అవార్డుకు ఆయన డిపార్ట్‌మెంట్ నుంచి ఎంపికయ్యారు. దుబాయి ప్రభుత్వ అధికారిక ప్రకటనకోసం ఎదురు చూస్తున్నారు.

మాతృభూమిపై ఇంతటి మమకారాన్ని చూపుతున్న మురళీకృష్ణను వాసవి అమ్మ వారు దీవించకుండా వుంటారా?

> **మాతృ దేశానికి తనవంతు సేవ చేయాలన్న సంకల్పంతో మురళీకృష్ణ దుబాయిలో వాసవి క్లబ్ స్థాపించారు.**



ప్రతికూల పరిస్థితుల్లో అవకాశాలు సృష్టించుకున్నవాడే జీవితాన్ని జయిస్తాడు.

# కొత్త నాయకత్వం... నూతనోత్తేజం




సికింద్రాబాద్‌లో
GATE & RCTS










ప్రతి ఏడాది డిసెంబర్ చివరిలో జరిగే గేట్& ఆర్.సి.టి.ఎస్. కొత్త, పాత నాయకత్వాల కలయిక.

క్షేత్రస్థాయి నాయకత్వాన్ని శక్తివంతం చేసే వేదిక 2025కి ఎన్నికలయిన జిల్లాల గవర్నర్లు, కేబినెట్ సెక్రటరీ, ట్రెజరర్, వైస్ గవర్నర్లు, రీజియన్‌చైర్‌పర్సన్లు. వీరందరికీ 2025 ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సహా హెడ్‌బోర్డు, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ 2024, హెడ్‌బోర్డు-2024, ఇంకా పూర్వ అధ్యక్షులు ట్రైనింగ్ ఇచ్చే సందర్భం. అదీ రెండు రోజులపాటు.

ఇకనేం...

***

డిసెంబర్ 29,30 తేదీల్లో సికింద్రాబాద్ మినర్వా గ్రాండ్ హొటల్‌లో జరిగిన గేట్ & ఆర్‌సీటీఎస్‌కు జిల్లాలనుంచి నాయకత్వం ఉత్సాహంగా తరలివచ్చింది. రెండు రోజులపాటు 2025 ఇంట ర్నేషనల్ లీడర్‌షిప్ చేపట్టే కార్యక్రమాలతో పాటు మోటివేషన్‌పై సెషన్స్‌ను శ్రద్ధగా విన్నారు.

## ఎవరెరు ఏమన్నారు?

- 2024 ట్రైనింగ్స్ కమిటీ ఛైర్మన్ పాత సుదర్శన్: జిల్లాస్థాయి నాయకత్వాన్ని చూస్తుంటే 2025 సంవత్సరాన్ని ఒక స్థాయికి తీసుకెళుతారన్న నమ్మకం కలుగుతోంది.
- ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ 2024 ఆర్.రవిచంద్రన్: మీరంతా కొత్తగా పదవుల్లోకి ఒక కలతో వచ్చారు. దాన్ని సాకారంచేసుకునేందుకు నిరంతరం శ్రమించండి.
- ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ 2025 ఇరుకుల్ల రామకృష్ణ: ఐ.ఇ.సి. ఆఫీసర్ల నుంచి క్షేత్రస్థాయి నాయకులవరకు వివిధ టాస్క్‌లు సిద్ధంగా వున్నాయి. 70వేల మంది వాసవియన్ల కోసం 50 కార్యక్రమాలను చేపట్టాం. 2025లో కసితో పనిచేయాలని వచ్చా.
- పైలెట్ ఫ్యాకల్టీ గంపా నాగేశ్వరరావు: దేశంలోని ఏ స్వచ్ఛంద సేవాసంస్థతో పోల్చి చూసినా మన సంస్థ ఎంతో క్రమశిక్షణ గలది. మీరంతా డిసిప్లిన్‌తో 2025 ప్రోగ్రామ్‌ను దిగ్విజయంగా నడిపించాలి.

## ఎవరెవరు ఏ సబ్జెక్ట్ డీల్‌చేశారు?

- ప్రముఖ సినీనటులు, ఆరేటర్ ప్రదీప్: నాయకస్థానాల్లో ఉన్నవారు నిరంతరం నేర్చుకోవాలి.
- ఇరుకుల్ల రామకృష్ణ: 2025 థీమ్ & ప్రోగ్రామ్
- నూలి వెంకటరమణమూర్తి: వివిధ సందర్భాల్లో అనుసరించాల్సిన ప్రొటకాల్స్
- ఆగిర్ వెంకటేష్: లీడర్‌షిప్& లక్షణాలు
- ఏ.వి.ఎస్.ఎన్.గుప్తా: డాన్ టు డస్క్ కార్యక్రమ పరిచయం
- డా॥వేముల హజరత్తయ్య గుప్తా: కె.సి.జి.ఎఫ్. విరాళాల విశిష్టత
- డా॥ పృథ్వీరాజ్ వల్లాల: 21వ శతాబ్దపు నాయకత్వ లక్షణాలు
- డా॥హెచ్.ఎస్. నాగభూషణ: స్వాట్ విశ్లేషణ
- డా॥ ఆకెళ్ల రాఘవేంద్ర: మోటివేషన్ సెషన్

## హెడ్‌బోర్డ్ నేతలేం చెప్పారు?

- గార్లపాటి శ్రీనివాసులు: కేబినెట్ సెక్రటరీ విధులు
- బోడా సాయి సూర్యప్రకాష్: కేబినెట్ సెక్రటరీ బాధ్యతలు
- సుజాత రమేష్‌బాబు: కేబినెట్ ట్రెజరర్ విధులు, బాధ్యతలు
- గజ్జెల రామకృష్ణ: రీజియన్ ఛైర్మన్ విధులు, బాధ్యతలు

## ఫలితం ఏమిటి?

- రెండు రోజుల సెషన్స్‌లో జిల్లా స్థాయి నేతలు ఫుల్ చార్జ్ పొందారు. సంవత్సరం పాటు ఎనర్జీతో పనిచేసేందుకు ఉద్యుక్తులయ్యారు. ప్రతినిధులందరికీ 2025 విప్రో డైరీ, పిన్స్, ఇయర్ ప్లానర్, కేలండర్ ఆఫ్ ఈవెంట్స్, కొత్త సంవత్సర కానుకలు ఇచ్చి పంపారు.


నీ మీద నువ్వు పెట్టుకునే పెట్టుబడే అన్ని పెట్టుబడుల్లోకి ఉత్తమమైంది.

# కొత్త గవర్నర్లను కలుసుకుందాం

2025 సంవత్సరానికి జిల్లా నాయకత్వం పగ్గాలు చేపట్టింది అక్టోబర్, నవంబర్‌లలో జరిగిన వివిధ జిల్లాల డిస్కాన్లలో అప్పటికే ఎన్నికయిన నేతలు జిల్లా గవర్నర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విసిఐ అగ్రనేతల సమక్షంలో ఇంటర్నేషనల్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారుల పరిశీలనలో 2024 గవర్నర్లు నూతన గవర్నర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కొన్ని జిల్లాల్లో గవర్నరలతో పాటు జిల్లా కాబినేట్ ఆఫీసర్లు కూడా అదే వేదికపై ప్రమాణం చేయడం విశేషం.



## V103A



**గోల్డెన్ * కేసీజీఎఫ్ గట్టు రాణి:** 2025వ సంవత్సరానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా V103A గవర్నర్‌గా అక్టోబర్ 20, 2024న గట్టు రాణి నిజామాబాద్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గాదె సుదర్శన్ గుప్తా నిర్వహించారు.

## V104A



**వి104ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ క్రౌన్ స్టార్ కె.సి.జి.ఎఫ్. రాచకొండ విజయలక్ష్మి:** నవంబంలో నల్గొండలో జరిగిన వి104ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ క్రౌన్‌స్టార్ కె.సి.జి.ఎఫ్ రాచకొమడ విజయలక్ష్మి ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ వాసవియన్ రాచర్ల కమలాకర్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు.

## V106A



**వి106ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్ స్టార్ కొత్త కోటేశ్వరరావు:** డిసెంబర్ 1న ఖమ్మంలో జరిగిన వి106ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్‌స్టార్ కొత్త కోటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ వాసవియన్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.

## V107A



**వి107ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ సిల్వర్ స్టార్ కె.సి.జి.ఎఫ్. ఇల్లెందుల కిషోర్:** నవంబర్ 24న కరీంనగర్‌లో జరిగిన వి107ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ సిల్వర్‌స్టార్ కె.సి.జి.ఎఫ్ ఇల్లెందుల కిషోర్ ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ జంధ్యం మాధవి ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.

## V108A

**వి 108 A జిల్లా 2025 కొత్త గవర్నర్ గా వాసవియన్ సిల్వర్ స్టార్ కె సి జి ఎఫ్ మిదిదొడ్డి రాధాకృష్ణ:** నవంబర్ 30 న వి 108 A జిల్లా 2025 కొత్త గవర్నర్ గా వాసవియన్ సిల్వర్ స్టార్ కె సి జి ఎఫ్ మిదిదొడ్డి రాధాకృష్ణ రాయచూరు లో ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా గవర్నర్ బిళ్లకంటి జగదీష్ గుప్త ప్రమాణ స్వీకారం చేయించారు.



## V201A



**వి201ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్ స్టార్ శ్రేయోభిలాషి తమ్మన అమర్‌నాథ్:** నవంబర్ 17న వైజాగ్‌లో జరిగిన వి201ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్‌స్టార్ శ్రేయోభిలాషి తమ్మన అమర్ నాథ్ ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ అడ్డగళ్ల వే.వే. గుప్తా ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.

## V203A



**వి203ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ విద్యాసంకల్ప కె.సి.జి.ఎఫ్. అన్నం సాయిసునీత:** నవంబర్ 30న విజయవాడలో జరిగిన వి203ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ విద్యాసంకల్ప కె.సి.జి.ఎఫ్ అన్నం సాయిసునీత ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ వాసవియన్ కొత్త గణేష్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు.

## V204A



**వి204ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్ స్టార్ కె.సి.జి.ఎఫ్. మునగాల చిరంజీవి:** నవంబర్ 17న చిలకలూరిపేటలో జరిగిన వి204ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్‌స్టార్ కె.సి.జి.ఎఫ్ మునగాల చిరంజీవి ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ వాసవియన్ కొలిశెట్టి శివసుబ్రహ్మణ్యం ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.

## V205A



**వి205ఎ జిల్లా గవర్నర్‌గా కె.సి.జి.ఎఫ్. చుండూరి గాయత్రి:** నవంబర్ 17న ఒంగోలు సమీపంలో జరిగిన వి205ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 సంవత్సరానికి నూతన గవర్నర్‌గా వాసవియన్ కె.సి.జి.ఎఫ్. చుండూరి గాయత్రి ప్రమాణస్వీకారం చేశారు. ఆమె చేత వి204ఎ గవర్నర్ పేర్ల సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు.

## V206A



**వి206ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ 2 స్టార్ కె.సి.జి.ఎఫ్. ముచ్చర్ల రాధాకృష్ణ:** అక్టోబర్ 27న పుట్టపర్తిలో జరిగిన వి206ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ 2స్టార్ కె.సి.జి.ఎఫ్ ముచ్చర్ల రాధాకృష్ణ ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ వాసవియన్ చుండూరి వెంకటేశ్వరరావు ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.

## V209A



**వి209ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ కందుకూరు సుబ్బరామయ్య:** నవంబర్ 9న కర్నూలులో జరిగిన వి209ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ కందుకూరు సుబ్బరామయ్య ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ జయంతి వెంకటేశ్వర్లు ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

## V210A



అక్టోబర్ 20వ తారీఖున తాళ్ళరేవులో జరిగిన వి 210 ఏ డిస్ట్రిక్ కాన్ఫరెన్స్ లో వాసవియాన్ గోల్డెన్ స్టార్ మానేపల్లి బంగార్రాజు 2025వ సంవత్సరానికి గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేశారు.ఆయన చేత జిల్లా గవర్నర్ గోకవరం సుభాష్ ప్రమాణ స్వీకారం చేయించారు.

## V211A



**వి211ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ ఎం.తేజస్వి గుప్తా:** నవంబర్‌లో పీలేరులో జరిగిన వి211ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ ఎం.తేజస్వీ గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ వాసవియన్ సోమిశెట్టి సురేష్‌బాబు ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.

మరికొందరు గవర్నర్లు 34వ పేజీలో

# ఆలయాల సందర్శనం




తమకం హాల్ స్వాగతం

**తమిళనాడు రాష్ట్రంలోని ముఖ్యనగరం, దేశ ఆధ్యాత్మిక పటంలో గొప్ప దివ్యక్షేత్రం, మదురై పట్టణం. వరుస తుపానులతో ఒకటే వాన. కాసేపు తెరిపిన పడగానే జనం రోడ్ల మీదకు వస్తున్నారు. ఇంతలోనే దట్టమైన మబ్బులు ముసురుకొని జోరున వాన.**




లక్ష్మీ బ్రదర్ కటౌట్

అంతటి వాననూ లెక్కచేయకుండా...రైల్వే స్టేషన్, బస్టాండ్లు, ఎయిర్‌పోర్ట్‌ల్లో వాసవియన్ల ప్రవాహం. అక్కడే పలకరింపులు...జై వాసవి అంటూ వాత్సల్య పూర్వక సంభాషణలు. 'మీరు ఇప్పుడేనా రావడం' అంటూ వాకబు చేయడం. తాము బుక్ చేసిన హెూటల్, లాడ్జి ఎక్కడుందా అంటూ ఒకరినొకరు సంప్రదించుకోవడం కనిపిస్తోంది. కానీ, అందరిలోనూ ఒకటే దిగులు. ఈ వాన ఇలాగే వుంటే ఎలా? దేశంలోని ఏడెనిమిది రాష్ట్రాలనుంచి, విదేశాలనుంచి వాసవియన్లు చేరేదెలా?

మదురైలో డిసెంబర్ 14,15 శనివారం, ఆదివారం రెండు రోజులపాటు దేశంలోని పెద్ద స్వచ్ఛంద సంస్థ వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ 2024 సంవత్సర సర్వసభ్య వార్షిక సమావేశానికి వేలాది వాసవియన్లు వివిధ మార్గాల ద్వారా మదురై చేరుకుంటున్నారు.



అమ్మవారి ఆశీస్సులు

ఆంధ్రనుంచి, తెలంగాణ నుంచి 24 గంటలు, 36 గంటల పాటు రైలు ప్రయాణం చేసి వచ్చిన వాసవియన్లను తమిళనాడు వాసవియన్లు ఆప్యాయంగా అక్కున చేర్చుకోవడంతో అంతటి అలసటను మర్చిపోయారు.

## మదురై మధుర స్మృతులు

మదురై పట్టణానికి ఒక విశిష్టత వుంది. మీనాక్షి అమ్మవారు కొలువై వుండటం ఒక ఆకర్షణ కాగా, మదురై చుట్టుపక్కల 200 కిలోమీటర్ల దూరంలో జీవితకాలంలో చూడదిన శ్రీరంగం, తంజావూరు, రామేశ్వరం, శ్రీ విల్లిపుత్తూరు వంటి తీర్థ క్షేత్రాలున్నాయి. దానితో ఎక్కడెక్కడో దూర ప్రాంతాలలో వున్న వాసవియన్లు ఐకాన్ జరగడానికి ఒకటి, రెండు రోజుల ముందుగానే తమిళనాడు చేరుకొని వాటిని దర్శించుకొని కుటుంబ సమేతంగా సమావేశ ప్రాంగణానికి చేరుకున్నారు.

- మదురై పట్టణం నడిబొడ్డు మీనాక్షి దేవాలయ ఉత్తర ద్వార ప్రాంతం. తమకం గ్రౌండ్ ఆరేడువేల మంది పట్టే విశాలమైన హాల్స్. ఒక హాల్ లో ప్రధాన ఎల్.ఇ.డి. స్క్రీన్ వాసవియన్లు కూర్చునే వీలు. మరొక హాలులో ఒకేసారి మూడు, నాలుగువేల మంది భోజనం చేసే సౌకర్యం.



శివ... శివ శంకరా




అదిరిపోయే హాల్



వేలాది మంది వీక్షణం

ICON 2024 The LEGEND

# ఐకాన్ సంబ్రమం



ఫోటో షూట్

- సమావేశ ప్రధాన ద్వారం దగ్గర మూషిక వాహనధారి అయిన వినాయకుడు తన తండ్రి శివదేవుని చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యం వాసవియన్లను ఆకట్టుకుంది.
- లోపల వేదికకు కుడివైపున అభయ హస్తంతో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు నిండైన రూపం. వాసవియన్లు నేరుగా వేదిక వద్దకు వెళ్లి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని వస్తున్నారు.
- అంతర్జాతీయ అధ్యక్షులు-2024 ఆర్. రవిచంద్రన్ ఎంట్రీ అదిరిపోయింది. సతీమణి చిత్ర రవిచంద్రన్ సమేతంగా సూర్య కిరణాల రథంపై మనుమడిని ఎత్తుకొని ఐకాన్ హాలులోకి వస్తుండగా వేలాది వాసవియన్లు తమ సీట్లలో నుంచి లేచి నిలబడి ఆయన 2024లో చేసిన సేవలకు అభినందన పూర్వకంగా హర్షధ్వానాలు చేశారు.
- ఐకాన్ రెండోరోజు ఆర్. రవిచంద్రన్‌ను ఐదు, పది రూపాయల నాణే లతో తులాభారం వేయడం అందరినీ ఆకర్షించింది. తులాభారం వేయగా తూగిన రూ. 1లక్ష20వేలు తిరుపతి అన్నదాన కార్యక్రమానికి ఆర్. రవిచంద్రన్ విరాళంగా ఇచ్చారు.
- మదురై ఐకాన్‌కు హాజరవడంతో పాటు, మీనాక్షి అమ్మవారి దర్శనం చేసుకోవాలన్న ఆకాంక్షతో ప్రతి వాసవియన్ రావడాన్ని దృష్టిలో పెట్టుకొని అందరికి వి.ఐ.పి. దర్శన కూపన్‌ను ఏర్పాటు చేయడంతో వాసవియన్లు మహదానంద పడ్డారు.
- జాతీయ పతాకాన్ని వి217ఎ జిల్లా గవర్నర్ పువ్వాడ వెంకట నారాయణ దేశభక్తి ఉట్టిపడుతున్న ఆహార్యంతో తీసుకురాగా, వాసవి పతాకాన్ని రవిచంద్రన్-చిత్ర దంపతుల కుమార్తె ఐ.ఇ.సి. ఆఫీసర్ సురేష్, కోడలు నివేత చేతబూని తీసుకువచ్చి ప్రథమ వనిత, తన మాతృమూర్తి వాసవియన్ చిత్రకు అందజేశారు.
- అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు, వి.సి.ఐ. అగ్రనేతల ఎంట్రీని వాసవి యన్లు అచ్చెరువొందేలా తీర్చిదిద్దారు. పూలరథంపై నెమళ్ల రూపధారుల నృత్యాలతో అగ్రనేతలను వేదికపైకి ఆహ్వానించారు.
- తమిళనాడుకు చెందిన రవిచంద్రన్ ప్రతిజ్ఞను, ప్రమాణస్వీకారాలను చక్కటి తెలుగులో చేయించడం వివిధ రాష్ట్రాల వాసవియన్లను ఆకట్టుకుంది.
- మూడు రోజులపాటు మదురైను ముంచెత్తిన వాన, ఆశ్చర్యకరంగా ఐకాన్ నాడు శాంతించింది. ఐకాన్ జరిగిన రెండు రోజులు వాన చుక్క లేకపోవడం విశేషం.


శభాష్ బేటా : బాగా కష్టపడ్డావ్



ఇక్కడొక ఫోటో


నాలుగు రాష్ట్ర రుచులు


జనమే జనం


అర్థవంతమైన ఆలోచనలే శాంతియుత జీవనానికి మార్గాన్ని చూపుతాయి

# సంస్థ కోసం, సమాజం కోసం

## ఇంటర్నేషన్ ప్రెసిడెంట్-ఆర్. రవిచంద్రన్




**అంతర్జాతీయ అధ్యక్షులు 2024 ఆర్. రవిచంద్రన్**

**అంతర్జాతీయ అధ్యక్షునిగా 2024లో లక్షా 50వేల కిలోమీటర్లు ప్రయాణించానని, 31 జిల్లాల్లో పర్యటించి వాసవియన్ల హృదయతీరాలను స్పృశించానని ఇంటర్నేషన్ ప్రెసిడెంట్-2024 వాసవియన్ డైమండ్‌స్టార్ కె.సి.జి.ఎఫ్. ఆర్. రవిచంద్రన్ అన్నారు. ఐకాన్ మొదటిరోజున ఆయన కీలకోపన్యాసం చేశారు. అంతకుముందు ఇంటర్నేషనల్ ట్రెజరర్, ఇంటర్నేషనల్ సెక్రటరీ, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా తిరిగింది ఒక ఎత్తయితే, 2024లో మారుమూల ప్రాంతాలలో పర్యటించి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నానని రవిచంద్రన్ తెలిపారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.**

- ఐదేళ్లపాటు నేను అన్ని రాష్ట్రాలు తిరిగినందుకు అన్ని ప్రాంతాల నుంచి ఆరువేల మంది వాసవియన్లు ఐకాన్‌కు తరలివచ్చారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల వారిని అలరించేలా ఏర్పాట్లు చేశాం.
- నేను ముందునుంచీ చెబుతున్నట్లుగా ఈ సంవత్సరం పాత రికార్డులను బద్దలు కొట్టలేదు. కొత్త రికార్డులు సృష్టించే ప్రయత్నం చేశాం.
- డాన్ టు డస్క్‌లో పూర్తి సేవాకార్యక్రమాలపై దృష్టిపెట్టాం. సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు రూ. 7కోట్ల విలువైన సేవలు అందించాం.
- మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపుల ద్వారా సెప్టెంబర్‌లో 5500 యూనిట్ల రక్త సేకరణ చేసి అధికారిక బ్లడ్ బ్యాంకులకు అందజేశాం.
- కోటి సీడ్ బాల్స్ తయారీని ఏడు రాష్ట్రాల్లో వేలాది వాసవియన్లు, క్లబ్‌లు ఒక పండుగలా నిర్వహించాయి. ఫలితంగా అందరి దృష్టిలో ఎలైట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నాం.
- వరంగల్‌లో కె.సి.జి.ఎఫ్. నైట్ ద్వారా సిల్వర్‌స్టార్ ఆపై దాతలను, పాతికేళ్ల నుంచి సేవ చేస్తున్న క్లబ్‌లను సత్కరించాం.
- వివాహ వార్షికోత్సవం సందర్భంగా మహిళలకు వెల్‌నెస్ టెస్టులు అన్నిప్రాంతాల్లో సమీపంలోని హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించాం.
- ఐదువేలకు మించిన సీడ్‌బాల్స్ చేసిన క్లబ్‌లకు ఒక కుట్టుమిషన్ అందజేశాం. క్లబ్స్ తిరిగి పేద మహిళల జీవనోపాధికి కుట్టుమిషన్లను వితరణ చేశాయి.


ఒక్క క్షణం కోపాన్ని అదుపులో వుంచుకుంటే...బాధపడే వెయ్యిక్షణాలను తప్పించుకోవచ్చు.

# సంవత్సరమంతా కృషి చేశా!

- వాసవియన్ల ఆరోగ్య అవగాహనకు ఉద్దేశించిన వాకథాన్‌లో వెయ్యిమంది 30 రోజులపాటు వంద కిలోమీటర్ల నడక పూర్తిచేశారు.
- తిరుచ్చిలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్‌మీట్‌ను పూర్తి ప్రొఫెషనల్ వాతావరణం లో నిర్వహించాం.
- సంస్థకు ఆర్థికంగా మేలు చేసే 12ఎ, విరాళాలకు మినహాయింపునిచ్చే 80జి సాధించడం 63 ఏళ్ల వి.సి.ఐ. చరిత్రలో మైలురాయి.
- కె.సి.జి.ఎఫ్. విరాళాలపై దృష్టిపెట్టి 8 సేవాసంకల్ప, 43 విద్యాసంకల్పలతో సహా 11,111 కె.సి.జి.ఎఫ్. విరాళాలు సాధించి కొత్త రికార్డు సృష్టించాం.
- శ్రేయోభిలాషి నిధిని మరింత ప్రయోజనకరంగా వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ఆర్యవైశ్య విద్యార్థుల సహాయార్థం, విద్యానిధి అనే పథకం తీసుకువచ్చాం. శ్రేయోభిలాషి నిధిని విద్యానిధికి వినియోగిస్తూ వడ్డీ లేని రుణాలు మంజూరు చేశాం.
- వి.కె.ఎస్.పి.లో వివిధ మార్పుల ద్వారా పథకాన్ని ముందుకు తీసుకెళ్లాం. గరిష్ట వయోపరిమితిని 61 సంవత్సరాలకు పెంచాం. సస్పెన్స్‌లో వున్న రూ.20కోట్లు వివరాలు 2025 ప్రెసిడెంట్‌కి అప్పగిస్తున్నాం.
- పర్మినెంట్ ప్రాజెక్టుల్లో భాగంగా గుడ్‌విల్ విజిట్స్‌లో ప్రభుత్వ బాలికల పాఠశాలలో 23 టాయ్‌లెట్ బ్లాక్‌లను ప్రారంభించాం. ఇందులో 13 తమిళనాడులోనే వుండటం విశేషం.




- డిసెంబర్ 10న తిరుపతిలో వి.సి.ఐ. ఆధ్వర్యంలో నిర్మించిన మరో భవనాన్ని, అన్న సమారాధనను ప్రారంభించాం.

సంవత్సరం పాటు శాయశక్తులా సంస్థ ఉన్నతికోసం, ఆర్యవైశ్య జాతి అభ్యున్నతి కోసం, సమాజ సేవాకార్యక్రమాల కోసం కృషి చేశాను. ఈ కృషిలో వి.సి.ఐ. పూర్వ అధ్యక్షులు ఎంతగానో సహకరించారని ఆర్.రవిచంద్రన్ కృతజ్ఞతలు తెలిపారు.

# బాధాతప్త హృదయాలతో శ్రద్ధాంజలి నెక్రాలజీ

ICON 2024 The LEGEND

2024లో దివంగతులైన వాసవియన్లకు ఐకాన్ బాధాతప్త హృదయంతో శ్రద్ధాంజలి ఘటించింది. మదురై ఐకాన్ రెండోరోజు ఉదయం 8గంటలకు దివంగత వాసవియన్లకు నివాళులు అర్పించే కార్యక్రమం నెక్రాలజీ జరిగింది. నెక్రాలజీ కమిటీకి ఛైర్మన్‌గా అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు నూలి వెంకటర మణమూర్తి వ్యవహరించగా, మరో అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు డా॥వే ముల హజరత్తయ్య గుప్తా కోఛైర్మన్‌గా శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్.రవిచంద్రన్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.

జనవరి నుంచి డిసెంబర్ మొదటివారం వరకు కన్నుమూసిన వాసవియన్ల ఫోటోలను ఎల్.ఇ.డి. స్క్రీన్‌పై ప్రదర్శిస్తుండగా నూలి వెంకటరమణమూర్తి వారి పేర్లను ప్రకటించారు. మరోపక్క డా॥వేముల హజరత్తయ్య గుప్తా జనన మరణాల రహస్యాలపై భగవద్గీత నుంచి ఎంపిక చేసిన శ్లోకాలను శ్రావ్యంగా ఆలపించడం వాసవియన్లను ఆకట్టుకుంది. ఇలా 140మంది దివంగతులకు నివాళులు అర్పించారు.

తొలుత ఐ.ఇ.సి. ఆఫీసర్లు, జిల్లా గవర్నర్లు ఆపై జిల్లా ఆఫీసర్ల నుంచి సాధారణ వాసవియన్ల వరకు శ్రద్ధాంజలి ఘటించారు. నెక్రాలజీ కార్యక్రమానికి ఎం.ఓ.సి. వల్లాల పృథ్వీరాజ్ సహకారం అందించారు.








# ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్-2025గా ప్రమాణ స్వీకారం

**డిసెంబర్ 14**

**సరిగ్గా ఉదయం 11.30 గంటలు**

సువిశాలమైన ఐకాన్ హాలులో వేలాదిమంది ఉత్కంఠతో ఎదురుచూస్తు న్నారు. మరికొద్ది నిముషాల్లో 2025 వి.సి.ఐ. సారథిని ప్రకటించనున్నారన్న సమాచారం తెలిసి హాలు బయట ఉన్నవారు కూడా హుటాహుటిన లోపలికి చేరుకున్నారు.

- అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్ సూచన మేరకు ఎన్నికల కమిటీ-2024 ఛైర్మన్ ఆగిర్ వెంకటేష్, కో-ఛైర్మన్ సౌభాగ్య వి. ఆదికే శవన్, సభ్యులు నూలి వెంకటరమణమూర్తి ఎన్నికలకు సంబంధించి కొన్ని వివరాలు తెలిపారు.
- 2025 జిల్లా ఎన్నికలకు సంబంధించి 30 జిల్లాల్లో గవర్నర్ల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఒక్క జిల్లాలో పోటీ అనివార్యం కాగా ఓటింగ్ ద్వారా కొత్త గవర్నర్‌ను ఎన్నుకున్నారు. అక్కడ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.
- ఇక అంతర్జాతీయ ఎన్నికలకు సంబంధించి సెప్టెంబర్ 15న ఇంటర్నేషన ల్ ప్రెసిడెంట్, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్-ప్రెసిడెంట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిన నవంబర్ 8న హైదరాబాద్‌లో నామినేషన్ల స్వీకరణ జరిగింది. ఆరోజున ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పోస్టుకు వాసవిక్లబ్ యాదాద్రి భువనగిరి, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్-ప్రెసిడెం ట్ పోస్టుకు వాసవిక్లబ్ ఒంగోలు నుంచి దాఖలైన నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని ప్రకటించినట్లు ఎన్నికల కమిటీ ఛైర్మన్ ఆగిర్ వెంకటేష్ సభకు వివరించారు. ఎన్నికల కమిటీ నివేదికను అంతర్జాతీయ అధ్యక్షులు రవిచంద్రన్‌కు సమర్పించారు.

## అధికారిక ప్రకటన

వేలాదిమంది వాసవియన్లు ఉత్కంఠతో చూస్తుండగా ఆర్. రవిచంద్రన్ 2025 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికయిన నాయకుల పేర్లను ప్రకటించారు.

- 2025 ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా వాసవియన్ డైమండ్ స్టార్ కె.సి.జి.ఎఫ్. ఇరుకుల్ల రామకృష్ణ
- 2025 సంవత్సరానికి ఇంటర్నేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా వాసవియన్ సౌభాగ్య సేవా సంకల్ప కె.సి.జి.ఎఫ్. శిద్దా సూర్యప్రకాశ రావులు

ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించడంతో వాసవియన్ల హర్షధ్వానాలతో ఐకాన్ హాలు దద్దరిల్లిపోయింది.

## గ్రాండ్ ఎంట్రీ

- అధికారిక ప్రకటన వెలువడగానే వందలాది వాసవియన్లు కొత్త అధ్యక్షు లు ఇరుకుల్ల రామకృష్ణను ఊరేగింపుగా బాజాభజంత్రీలతో ఐకాన్ హాలులోకి తీసుకువచ్చేందుకు ఉపక్రమించారు. సరిగ్గా అప్పుడే...ఆయన గురించి ఎల్.ఇ.డి. స్క్రీన్‌పై ఆడియో విజువల్ ప్రదర్శించారు. కొత్త ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గురించి తెలుసుకునేందుకు వాసవియన్లు ఉత్సాహం చూపారు. ఆసక్తిగా విన్నారు.
- ఆడియో విజువల్ పూర్తవుతుండగా వందలమంది వాసవియన్లు ఇరుకుల్ల వదనంతో వున్న ఫేస్‌మాస్క్‌లను పెట్టుకొని, ప్లకార్డులతో హాలులోకి ప్రవేశించారు. వనితలు తలపాగాలు పెట్టుకొని తెలంగాణ సాంప్రదాయాన్ని అనుసరించి బతుకమ్మ ఆడటం కనిపించింది.

 అందరికీ అనుకూలంగా వుండాలనుకునేవాడు ఎప్పుడూ ఓడిపోతూనే వుంటాడు. 

ICON 2024 The LEGEND

# ఎంజాయ్ చేయాలని రాలా! మిమ్మల్ని ఎంగేజ్ చేయించాలని వచ్చా!

వాసవాంబ అంటూ హుషారెత్తించే పాట నేపథ్యంలో వినిపిస్తుండగా రథంపై ఇరుకుల్ల రామకృష్ణ తన సతీమణితో కలిసి హాలు లోపలికి రావడం కన్పించి వేలాది మంది వాసవియన్లు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు. కొత్త అధ్యక్షుల వారికి శుభాకాంక్షలు తెలిపేందుకు, ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. చాలామంది వాసవియన్లు ఇంటర్నేషనల్ ప్రెసిడెం ట్ ఎంట్రీని తమ సెల్‌ఫోన్లలో బంధిస్తూ కనిపించారు. హాలులో వంద మీటర్ల దూరం దాటి వేదికపైకి వచ్చేందుకు ముప్పావుగంట సమయం పట్టింది.

## అచ్చ తెలుగులో ప్రమాణం

అంతర్జాతీయ అధ్యక్షులు-2024 ఆర్. రవిచంద్రన్ నూతన అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నిత్యం ఉషోదయ వేళ తేట తెలుగులో శుభ సందేశాలు పంపే అలవాటున్న ఇరుకుల్ల రామకృష్ణ అచ్చ తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. పక్కనే అర్ధాంగి, ముగ్గురు కుమారులు నిలువగా రాబోయే సంవత్సరం పాటు వి.సి.ఐ. సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయగలనని ప్రమాణం చేశారు.

ప్రమాణస్వీకారం పూర్తికాగానే ఇరుకుల్ల రామకృష్ణను రవిచంద్రన్ అభినం దించి శాలువాతో సత్కరించారు. కొత్త సంవత్సరంలో సరికొత్త విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆపై ఇరుకుల్ల రామకృష్ణ వి.సి.ఐ. అగ్రనేతల ఆశీస్సులు అందుకున్నారు. పలువురు అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు ఆయన ను సన్మానించారు.

## గదాధరుడు రామకృష్ణ

అంతర్జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ఇరుకుల్ల రామకృష్ణను సన్మానించేందుకు వి.సి.ఐ. అగ్రనేతలు, జిల్లా నాయకులు పోటీపడ్డారు. సొంత జిల్లా నేతలు ఇరుకుల్ల రామకృష్ణను సన్మానించి వెండి కిరీటం అలంకరించారు. ఆయనకు వెండి గదను బహూకరించారు. ఆజాను బాహుడైన ఇరుకుల్ల రామకృష్ణ భుజంపై గదను ఉంచుకొని ఫోటోలకు ఫోజులివ్వవలసిందిగా వాసవియన్ల కోరికను ఆయన మన్నించారు.

* * *

సరదాగా ఎంజాయ్ చేయాలన్న ఉబలాటంతో తాను అంతర్జాతీయ అధ్య క్షుని పదవిలోకి రాలేదని...ఒక విధమైన కసితో 2025 సంవత్సరమంతా అహర్నిశలూ కృషిచేస్తానని అంతర్జాతీయ అధ్యక్షులు-వాసవియన్ డైమండ్ స్టార్ కె.సి.జి.ఎఫ్. ఇరుకుల్ల రామకృష్ణ ప్రకటించారు. డిసెంబర్ 15న ఐకాన్ వేదికనుంచి పదవీ అంగీకార ప్రసంగం చేశారు. 2016లో తనను ఐ.ఇ.సి. నుంచి సస్పెండ్ చేశారని, మూడేళ్లపాటు ఉన్నత పదవులకు దూరంగా వుంచారని ఇరుకుల్ల రామకృష్ణ ఉద్వేగంతో చెప్పారు. అయితే గోడకు కొట్టిన బంతిలాగా తాను అంతే వేగంతో ముందుకు వచ్చానని, ఇరుకుల్ల రామకృష్ణ అన్నారు. తెల్లటి కుర్తా ధరించిన ఇరుకుల్ల రామకృష్ణ జైబోలో వాసవి మాతాకీ జై అంటూ ప్రసంగం మొదలుపెట్టారు. పదవి సమ్మతి ప్రసంగం ఆయన మాటల్లోనే...

- కె.సి.జి.ఎఫ్, కొత్త సభ్యత్వం, కొత్త క్లబ్‌లు ఇలా అన్ని విషయాల్లోనూ గత రికార్డులు బద్దలు కొడతానని చెప్పారు. రికార్డులు తిరగరాస్తానని చెప్పను కానీ రామకృష్ణ బాగా పనిచేశాడని మీచేత అనిపించుకుంటాను.



- ఈ సంవత్సరం చేయాలని ఎన్నో కార్యక్రమాలు పెట్టుకున్నాను. ప్రతి కార్యక్రమానికి ఒక ఐ.ఇ.సి. ఆఫీసర్‌ను ఛైర్మన్‌గా నియమిస్తాం. వారు తమకు అప్పగించిన పని బాగా చేస్తే మిడ్‌కాన్‌లో మంచి ప్రమోషన్లు ఇస్తాను.
- వి.సి.ఐ. ఆర్థిక విషయాల్లో పారదర్శకంగా వుంటాం. ప్రతి మూడు నెలలకు ఆడిట్ చేసిన వివరాలు ఐ.ఇ.సి. ముందుంచుతాం. అలాగే, తగిన ముందస్తు సమాచారంతో వాసవియన్ ఎవరైనా వి.సి.ఐ. హైద రాబాద్ కార్యాలయంలో అకౌంట్స్ పరిశీలించవచ్చు.
- వి.కె.ఎస్.పి. పథకంలో సస్పెన్స్‌లో వున్న బ్యాలన్స్ ఆడిట్ జరుగుతోంది. సస్పెన్స్ అకౌంట్ వివరాలు వెల్లడయ్యాక వారివారి ఖాతాల్లో జమచేస్తాం. ఇంకా మిగిలిన సొమ్మును సేవాకార్యక్రమాలకు వినియోగిస్తాం.
- 365 కొత్త క్లబ్‌లను ఏర్పాటు చేస్తాము. ప్రతి జిల్లాలో కనీసం 40 క్లబ్ ఉండాలి. అలాలేని జిల్లాను మరొక జిల్లాలో కలిపేస్తాం.
- గుడ్‌విల్ విజిట్స్‌ను సులభతరం చేశాం. ప్రతి చిన్న క్లబ్ గుడ్‌విల్ విజి ట్ నిర్వహించేలా రూపొందించాం. ఈ సంవత్సరం కనీసం 500 గుడ్‌విల్ విజిట్స్ చేస్తాను. సిక్ క్లబ్‌లు ఎక్కువగా వున్న ప్రాంతానికి వె ళ్లేందుకు ప్రాధాన్యం ఇస్తాను.
- ఈ సంవత్సరం ఒక ప్రత్యేక రోజున చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సహకారం తో రక్తదాన శిబిరాలు అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తాం. దీనికి ముఖ్య అతిథిగా చిరంజీవిని ఆహ్వానిస్తాం.
- వాసవి సేవా ఉద్యమంలో గతంలో చురుగ్గా వుండి వివిధ కారణాల రీత్యా ప్రస్తుతం దూరంగా వున్న వాసవియన్లను 'ఘర్‌వాపసి' అనే కార్యక్రమం ద్వారా మళ్లీ వి.సి.ఐ. గొడుగు కిందకు తీసుకువస్తాము.

ICON 2024 The LEGEND

# ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా శిద్దా సూర్యప్రకాశరావు ప్రమాణం



2025 సంవత్సరానికి ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్-ప్రెసిడెంట్‌గా, వాసవియన్ సౌభాగ్య సేవా సంకల్ప శిద్దా వెంకట సూర్యప్రకాశరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన శ్రీమతి జయశ్రీ, కుమార్తె చెంతన వుండగా శిద్దా చేత 2024 అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్ ప్రమాణ స్వీకారం చేయించారు. వాసవి సేవాఉద్యమంలో రెండున్నర దశాబ్దాల సేవలతో ఎదిగిన మృదుస్వభావి శిద్దా సూర్యప్రకాశరావు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు శిద్దా సూర్యప్రకాశరావు వి.సి.ఐ. వ్యవస్థలో రెండో అత్యున్నత స్థానం ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రవిచంద్రన్ వాసవియన్ల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. వెంటనే శిద్దా దంపతులను పూలరథంపై ఆయన సొంత జిల్లా వి205ఎ జిల్లా నాయకులు, వివిధ జిల్లాల వాసవియన్ నేతలు వేదిక వద్దకు బాజా భజంత్రీలతో తోడ్కొని వచ్చారు. అదే సమయంలో శిద్దా సూర్యప్రకాశరావును సభకు పరిచయం చేస్తూ ఆడియో-విజువల్‌ను ప్రదర్శించారు. ఒంగోలు పట్టణంలో గ్రానైట్ వ్యాపారంలో ఉన్న శిద్దా సూర్యప్రకాశరావు సమాజం తనకెంతో ఇచ్చిందని, తిరిగి సమాజానికి ఇచ్చేందుకు సేవా ఉద్యమంలో పాల్గొంటున్నట్టు ఏ.వి. ద్వారా తెలుసుకొని వాసవియన్లు ఆయనకు మనసుల్లోనే అభినందనలు తెలిపారు.

# ఇంటర్నేషనల్ హెడ్ బోర్డ్ ప్రమాణస్వీకారం







అంతర్జాతీయ అధ్యక్షులు-2025 ఇరుకుల్ల రామకృష్ణ తన డిప్యూటీలను నియమించుకున్నారు. వి.సి.ఐ. బైలాస్‌ను అనుసరించి ఇంటర్నేషనల్ ఎగ్జి క్యూటివ్ వైస్-ప్రెసిడెంట్‌గా శిద్దా సూర్యప్రకాశరావు ఎన్నికకాగా, ఇరుకుల్ల ఇంటర్నేషనల్ సెక్రటరీ, ఇంటర్నేషనల్ ట్రెజరర్‌లను నియమించారు. 2025లో ఇంటర్నేషనల్ హెడ్‌బోర్డులో ఒక ప్రధాన మార్పు జరిగింది. 2025 నుంచి ఇంటర్నేషనల్ సెక్రటరీ రెండు పోస్టులుగా మార్పు జరిగింది. వి.సి.ఐ. పాలన, సేవాకార్యక్రమాలు రెండూ రెండు కళ్లుగా వుండటంతో ఇంటర్నేషనల్ సెక్రటరీ-అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీస్ యాక్టివిటీస్ అనే రెండు పోస్టుల విధానం అమల్లోకి వచ్చింది. 2025 సంవత్సరానికి ఇంటర్నేషనల్ సెక్రటరీ అడ్మినిస్ట్రేషన్‌గా వి101ఎ జిల్లాకు చెందిన ఐ.ఇ.సి. ఆఫీసర్ వాసవియన్ గార్లపాటి శ్రీనివాసులు నియమితు లయ్యారు.

ఇక ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీస్ యాక్టివిటీస్‌గా వి215ఎ జిల్లాకు చెందిన ఐ.ఇ.సి. ఆఫీసర్ వాసవియన్ బోడా సూర్యప్రకాశరావు నియమితులయ్యారు. ఇక ఇంటర్నేషనల్ ట్రెజరర్‌గా వి502ఎ జిల్లాకు చెందిన ఐ.ఇ.సి. ఆఫీసర్ సుజాతా రమేష్‌బాబును నియమించారు. ఈ ముగ్గురి చేత అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఐ.పి.ఆర్.ఒ. ప్రమాణస్వీకారం

కాగా 2024 నుంచి అమల్లోకి వచ్చి ఇంటర్నేషనల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా వి 104 ఎ జిల్లాకు చెందిన ఐ.ఇ.సి. ఆఫీసర్ వాసవియన్ సిల్వర్ స్టార్ కోటగిరి రామకృష్ణ చేత అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ ప్రమాణస్వీకారం చేయించారు.



చేయగలనన్న విశ్వాసం వుంటే సగం పని పూర్తయినట్టే.

K.C.G.F NEW CLUBS

ICON 2024 The LEGEND

# 9 మందికి సూపర్ బెస్ట్ గవర్నర్ అవార్డులు

వి.సి.ఐ.కి ఆర్థికంగా బలం చేకూర్చే కె.సి.జి.ఎఫ్. విరాళాల సమీకరణ, కొత్త క్లబ్‌ల విస్తరణ రీత్యా ఐకాన్ వేదికపై **9**మంది జిల్లా గవర్నర్లకు అవార్డులు ప్రదానం చేశారు. ఆయా గవర్నర్ల కృషిని అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్ అభినందించారు.

## KCGF DONATIONS: SUPER BEST GOVERNORS



Vn. కొత్త గణేష్‌బాబు, వి203ఎ



Vn. అడ్డగళ్ల వేవే గుప్తా, వి201ఎ



Vn.ఓలేటి రష్మి, వి502ఎ

## NEW CLUBS



Vn. భానూరి నరసింహులు, వి105ఎ



Vn. సూరిశెట్టి నరసింహ గుప్తా, వి102ఎ



Vn. రాచర్ల కమలాకర్, వి104ఎ



జి.వి.ఎస్.సుభాష్, వి210ఎ



Vn. యలమర్తి నరసింగరావు, వి216ఎ



Vn. జంధ్యం మాధవి, వి107ఎ

(విదేశీ క్లబ్‌ల విస్తరణ) ఇవి కాక బెస్ట్ ఇన్నోవేటివ్ సూపర్ బెస్ట్ గవర్నర్ అవార్డులు:3, వైబ్రెంట్ సూపర్ బెస్ట్ గవర్నర్ అవార్డులు:6 బోర్న్ టు విన్ బెస్ట్ గవర్నర్ అవార్డులు:13, మందికి ప్రదానం చేశారు.

ICON 2024 The LEGEND

# NRI క్లబ్స్‌లో కొత్త జిల్లా V 601A

ఐకాన్ వేదికపై వాసవి సేవాఉద్యమంలో మరో జిల్లా అవతరించింది. పూర్తి విదేశీ క్లబ్‌లతో వి601ఎ జిల్లా ఆవిష్కరణ జరిగింది. ఈ జిల్లా తొలి గవర్నర్‌గా దుబాయ్‌కి చెందిన ఎన్.ఆర్.ఐ. నూకల మురళీకృష్ణ చేత అంతర్జాతీయ అధ్యక్షులు-2025 ఇరుకుల్ల రామకృష్ణ ప్రమాణస్వీకారం చేయించారు. ప్రస్తుతం మురళీకృష్ణ వాసవిక్లబ్ దుబాయి అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు. 2025 సంవత్సరంలో వి601ఎ జిల్లా గవర్నర్‌గా విదేశీ క్లబ్‌ల విస్తరణకు కృషి చేస్తారు.

- ప్రస్తుతం వి.సి.ఐ. నెట్‌వర్క్‌లో 18 ఎన్.ఆర్.ఐ. క్లబ్‌లున్నాయి. కాగా, ఒక ఎన్.ఆర్.ఐ. క్లబ్‌ను స్పాన్సర్ చేసిన క్లబ్‌కు రూ.20వేలు బహుమతి గా ఇస్తామని ఇరుకుల్ల రామకృష్ణ ప్రకటించారు. ఈ డబ్బును సేవా కార్యక్రమాలకు వినియోగించవచ్చు.
- వి601ఎ జిల్లా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నూకల మురళీకృష్ణ స్వస్థలం కడప జిల్లా జమ్మలమడుగు. దుబాయి వెళ్లి ప్రభుత్వ ఉద్యోగం సాధించి అక్కడే స్థిరపడ్డారు.




- ఆర్యవైశ్యులకు సమాజానికి సేవ చేయాలన్న సంకల్పంతో 2025లో అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ మార్గదర్శకత్వంలో నడవా లని నిర్ణయించుకున్నారు. పూర్తి ఎన్.ఆర్.ఐ. క్లబ్‌లతో కూడిన వి601ఎ జిల్లా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు.
- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జా, ఓమన్, అబుదాబి, కైరో తదిత ర ఏడు రాష్ట్రాలలో ఏడు క్లబ్‌లను మార్చి నెలాఖరుకల్లా ప్రారంభిస్తా నని ఆకుల మురళీకృష్ణ ఐకాన్ వేదికపై వాగ్దానం చేశారు.
- అక్కడి తెలుగు వారినందరినీ సమీకరిస్తానని వాసవిమాత జయంతి, ఆత్మార్పణ రోజులతో పాటు కార్తీక వనభోజనాలు పెద్దఎత్తున నిర్వహిస్తానని మురళీకృష్ణ చెప్పారు.
- 2025 సంవత్సరంలో ఎన్.ఆర్.ఐ.క్లబ్‌ల విస్తరణ ఛైర్మన్‌గా, ఇంటర్నే షనల్ డైరెక్టర్-మల్టిపుల్ జంధ్యం మాధవి వ్యవహరిస్తారని 2024లో వి107ఎ జిల్లా గవర్నర్‌గా ఆమె అత్యధిక అబ్రాడ్ క్లబ్‌లను నెలకొల్పా రని ఇరుకుల్ల రామకృష్ణ ప్రశంసించారు.

# ఎక్కడి నుంచైనా సభ్యత్వం VC. యూనివర్సల్



తన హయాంలో ప్రస్తుతం 70 వేలు వున్న సంస్థ సభ్యత్వాన్ని మరో 50వేలు పెంచాలన్న భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్న అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ ఇందుకు ఒక వినూత్నమైన కార్యాచరణ ప్రకటించారు.

- వాసవిక్లబ్ అంటే ఒక గ్రామం, పట్టణం, నగరంలో స్థాపించాలన్న భావన నుంచి బయటకు వచ్చి వి.సి.ఐ. బైలాస్ అనుమతించిన ఈ-క్లబ్ విధానాన్ని ఎంచుకున్నారు.
- ఆర్యవైశ్యులు ప్రపంచంలో ఎక్కడున్నా సభ్యత్వం తీసుకునే వెసులుబాటు కల్పించే ఒక కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టారు.
- వాసవిక్లబ్ యూనివర్సల్ పేరుతో ఐకాన్ కొత్త క్లబ్‌ను ఆవిష్కరించారు. ఈ ఆన్‌లైన్ క్లబ్‌లో ప్రపంచంలోని ఏ ప్రాంతంలో వున్న ఆర్య వైశ్యులైనా సభ్యులుగా చేరవచ్చు.
- ఇప్పటివరకు ఒకే ప్రాంతంలో వున్న ఆర్యవైశ్యులే కొత్త క్లబ్ పెట్టాలన్న పరిమితితో కొత్త సభ్యుల అభివృద్ధి వేగంగా జరగలేదు. ఇప్పుడు ఈ చొరవ కారణంగా సభ్యుల సంఖ్య విశేషంగా పెరుగగలదని అంతర్జాతీ య అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ అంచనా వేస్తున్నారు.
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం బాగా పెరిగినందున వాసవి క్లబ్ యూనివర్సల్ సభ్యులంతా వర్చువల్‌గా తరచూ కలుసుకొని ఫెలోషిప్ పెంచుకుంటారని ఇరుకుల్ల రామకృష్ణ చెప్పారు.
- కేలండర్ ఆఫ్ ఈవెంట్స్, ప్రోగ్రామ్ ఆఫ్ ది ఇయర్ కార్యక్రమాలను వేర్వేరు చోట్ల కలుసుకొని నిర్వహిస్తారని తెలిపారు.





# ఆకట్టుకున్న ఆవిష్కరణల పర్వం

ICON 2024 The LEGEND

**అంతర్జాతీయ అధ్యక్షులు-2025 ఇరుకుల్ల రామకృష్ణ థీమ్, ప్రోగ్రామ్‌ను వేలాది వాసవియన్ల కరతాళ ధ్వనుల మధ్య ఆవిష్కరింపజేశారు. థీమ్-ప్రో గ్రామ్ లోగోలతో పాటు వి.సి.ఐ. ఇమేజ్ బిల్డింగ్ ప్రోగ్రామ్, 2025 ఇయర్ ప్లానర్, 2025 ఇయర్ సిగ్నేచర్ సర్వీస్ ప్రోగ్రామ్‌లను అగ్రనేతల చేత ఆవిష్కరింపజేశారు.**

- 2025 థీమ్, ప్రోగ్రామ్ డిజిటల్ లోగోను అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు యాదా నాగేశ్వరరావు ఆవిష్కరించారు.
- థీమ్ & ప్రోగ్రామ్ Humanity-Community వివరణను అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు ఆగిర్ వెంకటేష్ విడుదల చేశారు.
- 2025 సంవత్సర వి.సి.ఐ. డైరీని మరో అంతర్జాతీయ పూర్వ అధ్యక్షుల ఎ.వి.ఎస్.ఎన్. గుప్తా ఆవిష్కరించారు.
- 2025 సంవత్సర వార్షిక ప్రణాళిక (యాన్యువల్ ప్లానర్)ను ఇరుకుల్ల రామకృష్ణ సతీమణి-వి.సి.ఐ. ప్రథమ వనిత ఇరుకుల్ల మమత విడుదల చేశారు.
- 2025లో వి.సి.ఐ. ప్రతిష్టను పెంచే వివిధ కార్యక్రమాల వివరాలను తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు.

### టాస్క్‌ల విడుదల

కాగా, వి.సి.ఐ.ని సంస్థాగతంగా మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు నిర్దేశించిన వివిధ హోదాల నేతలకు కొత్త అధ్యక్షులు వివిధ రకాల టాస్క్‌లను నిర్దేశించారు. ఈ లక్ష్యాల స్టాండ్‌లను (బోర్డులను) ఇంటర్నేషనల్ హెడ్‌బోర్డ్ సభ్యులు విడుదల చేశారు.

- ఐ.ఇ.సి. ఆఫీసర్లకు ఇచ్చిన టాస్క్‌ను ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాశరావు,
- జిల్లా గవర్నర్లకు ఉద్దేశించిన టాస్క్‌లను ఇంటర్నేషనల్ సెక్రటరీ (అడ్మినిస్ట్రేషన్) గార్లపాటి శ్రీనివాసులు,
- రీజియన్ ఛైర్‌పర్సన్లకు ఇచ్చిన టాస్క్‌లను ఇంటర్నేషనల్ సెక్రటరీ (సర్వీస్ యాక్టివిటీస్) బోడా సాయి సూర్యప్రకాశరావు,
- జోన్ ఛైర్‌పర్సన్స్‌కు నిర్దేశించిన టాస్క్‌లను ఇంటర్నేషనల్ ట్రెజరర్ సుజాతా రమేష్‌బాబు ఆవిష్కరించారు.

ప్రమాణ స్వీకారం నాడే టాస్క్‌లతో సహా పటిష్ట ప్రణాళికతో సంసిద్ధమైన కొత్త అంతర్జాతీయ అధ్యక్షుడిని వి.సి.ఐ. అగ్రనేతలతో సహా వాసవియన్లు అభినందనలతో ముంచెత్తారు.








# వాణిజ్య దిగ్గజాలకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు

ఐకాన్ వేదికపై వివిధ రంగాల్లో శ్రమించి ఉన్నత స్థానానికి చేరుకున్న వ్యాపారరంగ ప్రముఖులతో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాలు ప్రదానం చేసి బిజినెస్‌మన్ అయిన ఆర్. రవిచంద్రన్ తన ప్రత్యేకతను చాటుకున్నారు.

## శ్రీ కె.ఆర్. నాగరాజన్: రామ్‌రాజ్ కాటన్

పంచెలతో ప్రారంభించి దక్షిణాది వారి వస్త్ర సంప్రదాయాలకు పూర్వ వైభవం తెచ్చిన రామ్‌రాజ్ కాటన్ అధినేత శ్రీ ఆర్ నాగరాజన్‌ను లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ నాగరాజన్ మాట్లాడుతూ తాము తమిళనాడుకు చెందిన వారమైనా పంచెకట్టు సంప్రదాయాన్ని తెలుగువారి వద్దనే నేర్చుకున్నామన్నారు. రామరాజ్ కాటన్ ఫ్రాంచైజీలో 60శాతం మంది వాసవిక్లబ్ వారేనని నాగరాజన్ చెప్పారు. వి.సి.ఐ. అందించిన ఈ అవార్డు చేనేత పనివారికి ఇచ్చిన పురస్కారంగా తాను భావిస్తున్నానని అన్నారు.

## శ్రీ ఎస్.పి.ఎస్. సెల్వరాజ్, విజయరాజా: గోపాల్ పళ్లపొడి

జాతీయస్థాయి టూత్‌పేస్ట్‌ల పోటీని తట్టుకొని నిలబడిన వందేళ్ల గోపాల్ పళ్లపొడి అధినేత ఎస్.పి.ఎస్. సెల్వరాజ్‌కు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు దక్కింది. గోపాల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ తరపున మూడు త రాల ఎస్.పి.ఎస్. సెల్వరాజ్, విజయరాజాలు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఇప్పటికీ డిమాండ్ తగ్గని పళ్లపొడి మంచి టూత్‌పేస్ట్‌ను కూడా విడుదల చేసినట్టు తెలిపారు.

## డా॥శ్రీకాంత్ మెల్లవార్:హోమియోకేర్ ఇంటర్నేషనల్

తెలంగాణ, ఆంధ్ర, తమిళనాడు, కేరళల్లో 85 ఆసుపత్రులు నిర్వహిస్తున్న హోమియోకేర్ ఇంటర్నేషనల్ సి.ఎం.డి. డా॥శ్రీకాంత్ మెల్లవార్‌కు వి.సి.ఐ. తరపున లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డా॥శ్రీకాంత్ మెల్లవార్ మాట్లాడుతూ రవిచంద్రన్‌ని తన సోదరునిగా భావిస్తానని, వాసవిక్లబ్స్ అంటే సమాజసేవకు మారు పేరని అన్నారు. తమిళనాడులో 2011లో ప్రవేశించిన మద్రాస్‌లో 10 బ్రాంచీలు నిర్వహిస్తున్నామని డా॥శ్రీకాంత్ తెలిపారు. ఇంకా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను శ్రీ అరవింద్, జె.నటరాజన్, ఎ.డి. పద్మాసింగ్, ఎం.వి.ముత్తు రాజలింగం, శ్రీరాం, విశ్వనాథం, అనిరుథ్ గాంధిలకు ప్రదానం చేశారు.





## 3,000 అవార్డుల ప్రధానం





భారీ ఎత్తున ఐకాన్‌ను నిర్వహించిన అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్ అవార్డులలోనూ అదేస్థాయిని చూపారు. ఇంటర్నేషనల్‌స్థాయిలో వివిధ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలలో సహాయ సహకారాలు అందించిన ఐ.ఇ.సి ఆఫీసర్లతో సహా జిల్లా స్థాయిలో జిల్లా గవర్నర్ల నుంచి మొదలుపెట్టి కేబినెట్ సెక్రటరీలతో ప్రారంభించి క్లబ్ పి.యస్.టి.ల వరకు దాదాపు 3 వేల అవార్డులు ప్రధానం చేశారు. అంటే 2024లో కృష చేసిన ప్రతి స్థాయి వాసవియన్ నేతలను గుర్తించినట్టయ్యింది. 2024 అవార్డుల కమిటీకి చైర్మన్‌గా అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు వంకనార వాసుదేవరావు వ్యవహరించారు.

# 5 భాషల్లో విప్రో ఆవిష్కరణ



ప్రమాణ స్వీకారం రోజే ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్–2025 ఇరుకుల్ల రామకృష్ణ అరుదైన ఘనత సాధించారు. వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ విధివి ధానాల సంపుటి 2025 సంచికను ఐదు భాషల్లో రూపొందించారు. విప్రోను తెలుగు, ఇంగ్లీష్, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో ఐకాన్ వేదికపై విడుదల చేశారు. సాధారణంగా ఏటా విప్రోను తెలుగు, ఇంగ్లీష్, తమిళ భాషల్లో విడుదల చేయడం అనవాయితీ. అయితే 2025 అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ సూచనల మేరకు మరో రెండు భాషలు కన్నడ, హిందీ లతో కలిపి మొత్తం ఐదు భాషల్లో 2025 విప్రో వాసవిన్యూస్ ఎస్.వి. సురేష్ పర్యవేక్షణలో రూపొందాయి. వీటిని ఐకాన్ వేదికపై...

- తెలుగు సంచికను డా॥వేముల హజరత్తయ్య గుప్తా
- ఇంగ్లీష్ సంచికను గంపా నాగేశ్వరరావు
- తమిళ సంచికను సౌభాగ్య వి. ఆదికేశవన్
- కన్నడ సంచికను నూలి వెంకటరమణమూర్తి
- హిందీ సంచికను ఏ.వి.ఎస్.ఎన్. గుప్తా ఆవిష్కరించారు.

ICON 2024 The LEGEND

వాసవిక్లబ్‌లు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ల్లో విస్తరించి వున్నాయి. మహారాష్ట్ర వాసవియన్లతో పాటు ఉత్తరాదిలో విస్తరించడానికి ఉపకరించే హిందీలో విప్రోను విడుదల చేశారు.

విప్రోను ఐదు భాషల్లో రూపొందించినందుకు ఇరుకుల్ల రామకృష్ణను అంతర్జాతీయ అగ్రనేతలు అభినందించారు.

ఇదే సమయంలో తొలిసారిగా 2025 వి.సి.ఐ. డైరీని అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు ఆగిర్ వెంకటేష్ ఆవిష్కరించారు.

# ఐకాన్-2024 ప్రత్యేక సంచిక ది లెజెండ్ ఆవిష్కరణ

2024 సంవత్సరంలో ఆర్. రవిచంద్రన్ సాధించిన విజయాలు, మరపురాని సంఘటనలు, నిర్వహించిన సేవా కార్యక్రమాలతో రూపొందించిన ద లెజెండ్–ఐకాన్– 2024 ప్రత్యేక సంచికను ఐకాన్ వేదికపై వాసవియన్ల కరతాళ ధ్వనుల మధ్య ఆవిష్కరించారు. 48 పేజీల ఈ ప్రత్యేక సంచికలో 2024 జనవరిలో ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి ఐకాన్ వరకు దాదాపు 12 నెలలపాటు అంతర్జాతీయ అధ్యక్షుని హోదాలో ఆర్.రవిచంద్రన్ సాధించిన విజయాలు ప్రస్తావించారు.

- సంస్థాగత విజయాలుగా ఐ.టి. డిపార్ట్‌మెంట్ నుంచి 12–ఎ, 80–జి, రిజిస్ట్రేషన్లు.
- సేవాకార్యక్రమాలలో కోటి సీడ్ బాల్స్ ద్వారా ప్రపంచ రికార్డు కైవసం, మెగా బ్లడ్ డొనేషన్ ద్వారా ఐదువేల యూనిట్ల రక్త సేకరణ.

తదితర విజయాలను పొందుపరిచారు. రవిచంద్రన్ ఏడాది పాలనపై వి.సి.ఐ.కి మూల స్తంభాలవంటి అంతర్జాతీయ పూర్వ అధ్యక్షుల మనోగతాన్ని ప్రచురించారు. ప్రత్యేక సంచికను ఆకర్షణీయంగా రూపొందించిన వాసవి న్యూస్ ఎస్.వి. సురేష్ బృందాన్ని అంతర్జాతీయ అధ్యక్షులు–2024 అభినందించారు.



# ఐకాన్ కమిటీకి అభినందన మాల

ICON 2024 The LEGEND

ఐకాన్-2024కు వచ్చిన వాసవియన్లు ఏ ఇబ్బంది పడకుండా ఛైర్మన్, ఐ.ఇ.సి. ఆఫీసర్ వాసవియన్ సురేష్ సారథ్యంలో విస్తృతమైన ఏర్పాట్లు చే సింది. కమిటీకి అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు సౌభాగ్య వి. ఆదికేశవన్ గౌరవ సలహాదారునిగా వ్యవహరించారు.

శ్రీ సౌభాగ్య వి.ఆదికేశవన్ మాట్లాడుతూ, అమ్మవారు కొలువైన మదురై, పవిత్ర ప్రదేశమని, అయితే ఏడాది పొడవునా వేడి వాతావరణం వుంటుందన్నారు. అయితే ఆరేడు రాష్ట్రాలనుంచి వేలాది వాసవియన్లు వస్తున్నందున అమ్మవారి కరుణతో వరుణదేవుడు కటాక్షించి వాతావరణం చల్లబడిందన్నారు. రవిచంద్రన్ ఈ సంవత్సరమంతా రేయింబవళ్లు కష్టపడ్డారన్నారు.

శ్రీ కమిటీ ఛైర్మన్ సురేష్ మాట్లాడుతూ, విచ్చేసిన అతిథులతో పాటు వేడు కను విజయవంతం చేసేందుకు కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ కోఛైర్‌పర్సన్, ఐ.ఇ.సి. ఆఫీసర్ లక్ష్మీబాలాజీ మాట్లాడుతూ, రవి అన్న ఐకాన్ రెండు రోజులు అంగుళం...అంగుళం ప్లాన్ చేశారన్నారు.



రూముల అలాట్‌మెంట్ నుంచి రెండోరోజు టెక్ అనేవరకు ప్రతి పనినీ పర్యవేక్షించారన్నారు. వీరితోపాటు ఐకాన్ కమిటీ సెక్రటరీ సుజాతా రమేష్‌బాబు, ట్రెజరర్ ఆర్. సతీష్‌కుమార్, కోఆర్డినేటర్, రవిచంద్రన్ తనయుడు వాసవిక్లబ్ మదురై ప్రెసిడెంట్ రామ్ విఘ్నేష్‌ను అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్ సన్మానించారు.

## ఐకాన్ ప్యాట్రన్లకు సత్కారాలు



ఐకాన్-2024కు పదిమంది డోనార్లు ప్యాట్రన్లుగా వ్యవహరించారు. వీరికి ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. ప్యాట్రన్ల ఉదారతకు, అంతర్జాతీయ అధ్యక్షులు-2024 ఆర్. రవిచంద్రన్ అభినందనలు తెలిపారు.

1. వాసవియన్ సేవాసంకల్ప కె.సి.జి.ఎఫ్. ఏ.అరవిందన్
2. వాసవియన్ 2స్టార్ కె.సి.జి.ఎఫ్. ఏ.రేవతి
3. వాసవియన్ విద్యాసంకల్ప బోడా సాయిసూర్యప్రకాష్
4. వాసవియన్ 2స్టార్ కె.సి.జి.ఎఫ్. బోడా అనంత శారద
5. వాసవియన్ వైభవం సేవా శిరోమణి, గుండా ప్రకాశరావు
6. వాసవియన్ విద్యాసంకల్ప గుండా హైమవతి
7. వాసవియన్ సేవాసంకల్ప బి.ఎల్. కుమారవేల్
8. వాసవియన్ సేవాసంకల్ప బి.చిత్ర
9. వాసవియన్ విద్యాసంకల్ప వి.ఎస్. సెంథిల్‌కుమార్
10. వాసవియన్ షర్మిల ఎస్.కుమార్

ప్యాట్రన్లను రవిచంద్రన్ కృతజ్ఞతా పూర్వకంగా సన్మానించారు.

## ఆర్యవైశ్య మహాసభ జనరల్ సెక్రటరీగా కె.సి.గుప్తా సేవలు

వాసవిక్లబ్స్, ఆర్యవైశ్య మహాసభ వేరువేరు కాదని, రెండూ పరస్పరం సహకరించుకుంటాయని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాద లక్ష్మీనారాయణ అన్నారు. డిసెంబర్ 15న ఐకాన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఇరుకుల్ల రామకృష్ణ తెలంగాణ ఆర్యవైశ్య యువజనసంఘం అధ్యక్షునిగా తనకు చాలాకాలం నుంచి చేదోడువాదోడుగా ఉన్నారని ఇప్పుడు 2025 సంవత్సరానికి వి.సి.ఐ. అధ్యక్షునిగా పదవి చేపట్టడం సంతోషంగా వుందని లక్ష్మీనారాయణ చెప్పారు. వాసవిక్లబ్ స్థాపించిన స్వర్గీయ కె.సి. గుప్తా ఆర్యవైశ్య మహాసభ జనరల్ సెక్రటరీగా సేవలందించారని అందువల్ల ఆర్యవైశ్య సభ- వాసవిక్లబ్స్ వేర్వేరు కాదన్నారు. ఇరుకుల్ల రామకృష్ణ 2025లో చేపట్టబోయే ఎన్నో కార్యక్రమాలు ప్రకటిం చారని, ఆయన ఆలోచనలకు వాసవియన్ల కార్యాచరణ తోడవ్వాలని ఆకాం క్షించారు. వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షునిగా ఇరుకుల్ల రామకృష్ణ రోజు కో కార్యక్రమం చేసుకుంటూ వెళుతూ 2025లో విజయం సాధించాలని అమరవాద లక్ష్మీనారాయణ శుభాకాంక్షలు తెలిపారు.



# బేనర్ ప్రెజెంటేషన్‌లో పుష్ప కాన్సెప్ట్‌కు ఫస్ట్ ప్రైజ్

**ఐకాన్‌లో రెండు రోజులు వివిధ జిల్లాల బేనర్ ప్రెజెంటేషన్ల ప్రత్యేక ఆక ర్షణగా నిలిచాయి. వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ వార్షిక సమావేశంలో వివిధ జిల్లాల ఉనికిని తెలియజెప్పేవే బేనర్ ప్రెజెంటేషన్స్. వార్షిక సమావేశానికి తాము హాజరయ్యామంటూ జిల్లాలు తమ గవర్నర్ల నాయకత్వంలో బృందం గా వచ్చి అంతర్జాతీయ అధ్యక్షునికి తమ జిల్లా బేనర్ సమర్పిస్తారు.**

## రకరకాల కన్సెప్ట్‌లు

కాగా, వేలాదిమంది హాజరయ్యే ఐకాన్‌లో అందరినీ ఆకట్టుకునే వివిధ రకాల కాన్సెప్టులు, వేషధారణతో జిల్లా బేనర్లు తీసుకువచ్చి సమర్పించడం ఒక ఆనవాయితీగా వస్తోంది. బేనర్ ప్రెజెంటేషన్‌ను మరింత ఆకర్షణీయంగా పోటీ వాతావరణంలో నిర్వహించేందుకు అంతర్జాతీయ అధ్యక్షులు అత్యుత్త మ బేనర్ ప్రెజెంటేషన్‌కి బహుమతులు ప్రకటించడం మొదలైంది. దానితో జిల్లా గవర్నర్లకు, జిల్లా నేతలు ఐకాన్‌కు ముందునుంచే బేనర్ ప్రెజెంటేషన్‌కు సన్నద్ధం కావడంతో అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

## మదురై ఐకాన్‌లో విజేతలు

మదురైలో జరిగిన ఐకాన్–2024లో రెండు రోజులపాటు బేనర్ ప్రెజెం టేషన్ జరిగింది. డిసెంబర్ 14,15 తేదీల్లో జరిగిన బేనర్ ప్రెజెంటేషన్లు వాసవియన్లను ఆకట్టుకున్నాయి. వీటిలో ఉత్తమ బేనర్ ప్రెజెంటేషన్ ఎంపిక చేసేందుకు అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్ ముగ్గురు అగ్రనేతలను న్యాయనిర్ణేత కమిటీగా ప్రకటించారు.

- అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు ముస్త్యాల శంకర్
- అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు యాదా నాగేశ్వరరావు
- ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాశరావు

ఈ కమిటీ నాలుగు జిల్లాలకు ఉత్తమ బేనర్ ప్రెజెంటేషన్ కింద మొదటి, రెండు, మూడు (రెండు జిల్లాలు) బహుమతులు నిర్ణయించారు.



**మొదటి బహుమతి వి213ఎ జిల్లా:** చలనచిత్ర సీమలో సంచలన విజయం సాధించిన పుష్ప–2 సినిమాలో ప్రధాన ఘట్టాన్ని వేషధారణతో ప్రదర్శించిన వి213ఎ జిల్లాకు ప్రథమ బహుమతి లభించింది. ఈ జిల్లా గవర్నర్ కంచ ర్ల రామ్మోహనరావు నాయకత్వంలో జిల్లా బహుమతి అందుకుంది.



**రెండో బహుమతి వి211ఎ జిల్లా:** అష్టలక్ష్ములు–శ్రీ వెంకటేశ్వర స్వామిల తో అమ్మవారి భజన గీతాలతో రంజింపజేసిన వి211ఎ జిల్లా ద్వితీయ బహుమతి అందుకుంది.



**వి215ఎ జిల్లాకు మూడో బహుమతి:** అంతర్జాతీయ అధ్యక్షులు–2024కి చిహ్నంగా సూర్య–చంద్రుల బొమ్మలలో 'వి' లోగోతో పూల పల్లకిలో వాటిని తీసుకువచ్చి వేదికపై రవిచంద్రన్‌కు అయోధ్య శ్రీరామునిగా వేషధారణ చేయించిన వి215ఎ జిల్లాకు మూడో బహుమతి లభించింది. జిల్లా గవర్నర్ కాళ్లకూరి ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలోని జిల్లా టీమ్‌కు బహుమతి అందుకుంది.



**వి107ఎకు మూడో బహుమతి:** తెలంగాణ సంప్రదాయానికి సంకేతంగా బోనం ఎత్తడం, పోతురాజు వేషధారణతో 70మంది వాసవియన్లు చేసిన ప్రదర్శన తృతీయ బహుమతి లభించింది. పోతరాజు వేషధారణ వి107ఎ జిల్లా ఐ.ఇ.సి. ఆఫీసర్ రేణికుంట్ల శ్రీనివాస్ వేయగా, జిల్లా గవర్నర్ జంధ్యం మాధవి ఆధ్వర్యంలో జిల్లా వాసవియన్లు బహుమతి అందుకున్నారు.

# 2025 జిల్లా గవర్నర్లను కలుసుకుందాం!



**వి212ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్ స్టార్ కె.సి.జి.ఎఫ్. తూనుగుంట్ల శ్రీధర్:** నవంబర్‌లో విజయవాడకు సమీపంలోని గుంటుపల్లిలో జరిగిన వి212ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్‌స్టార్ కె.సి.జి.ఎఫ్. తూనుగుంట్ల శ్రీధర్ ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ వాసవియన్ కె.ఎల్.వి. సతీష్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు.




**వి213ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ 5 స్టార్ కె.సి.జి.ఎఫ్. ఊటుకూరి కిరణ్‌కుమార్:** నవంబర్ 17న జంగారెడ్డిగూడెంలో జరిగిన వి213ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ 5స్టార్ కె.సి.జి.ఎఫ్ ఊటుకూరి కిరణ్‌కుమార్ ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ వాసవియన్ కంచర్ల రామ్మోహన్‌రావు ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.



**వి215ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్ స్టార్ కె.సి.జి.ఎఫ్. ఎందూరి రాఘవకుమారి:** రాజమండ్రిలో జరిగిన వి215ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్‌స్టార్ కె.సి.జి.ఎఫ్ ఎందూరి రాఘవకుమారి ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ కాళ్లకూరి ప్రవీణ్‌కుమార్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు.



**వి216ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్ స్టార్ కె.సి.జి.ఎఫ్. కొల్లూరి పార్వతి:** నవంబర్ 10న అనకాపల్లిలో జరిగిన వి216ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్‌స్టార్ కె.సి.జి.ఎఫ్ కొల్లూరి పార్వతి ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ వాసవియన్ వై. నరసింగరావు ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు.

V302A



**వి302ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్ స్టార్ కె.సి.జి.ఎఫ్. అశ్వత్థ నారాయణమూర్తి కె.ఎ.:** నవంబర్ 2న బెంగళూరులోని మల్లేశ్వరంలో జరిగిన వి302ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్‌స్టార్ కె.సి.జి.ఎఫ్ అశ్వత్థ నారాయణమూర్తి ప్రమాణస్వీకారం చేశారు. 2024 గవర్నర్ వాసవియన్ ప్రభావతి ప్రకాష్ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.

V401A




**వి401ఎ జిల్లా గవర్నర్‌గా వాసవియన్ సునీత సతీష్ వట్టంవార్:** డిసెంబర్ 1న నాందేడ్ (మహారాష్ట్ర)లో జరిగిన వి401ఎ జిల్లా డిస్కాన్‌లో 2025 కొత్త గవర్నర్‌గా వాసవియన్ సునీత సతీష్ వట్టంవార్ ప్రమాణస్వీకారం చేశారు. 2024 రాహుల్ చక్రవార్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు.

V503A



**వి 503ఏ జిల్లా దిస్కాన్ లో వాసవియం కె సి జి ఎఫ్ మురళీ గుప్త :** నవంబర్ 10 న తమిళ నాడు అత్తూరు లో జరిగిన వి 503ఏ జిల్లా దిస్కాన్ లో వాసవియం కె సి జి ఎఫ్ మురళీ గుప్త 2025 కొత్త గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేశారు.ఆయన చేత జిల్లా గవర్నర్ ఆదిశేషన్ ప్రమాణ స్వీకారం చేయించారు.

## ఆర్యవైశ్యుల గోత్రనామాలు



- **ఋషి: ప్రభాతుడు, గోత్రము: ప్రాభాతస, సంకేత నామములు:** ఉద్వా హకుల, రవిశివకుల, పెండ్లికుల, పెళ్లికుల.
- **ఋషి: మాండవ్యుడు, గోత్రము: మానవస, సంకేత నామములు:** మానాభ కుల, మానసకుల, మన్యకుల, మన్యసకుల, మానాచ్ఛకుల.
- **ఋషి: అంగీరసుడు, గోత్రము: గార్గ్యస, సంకేత నామములు:** ప్రహీణు, ప్రహణకుల, పైడికుల, ప్రహిణుకుల.
- **ఋషి: గోపకుడు, గోత్రము: గౌపకస, సంకేత నామములు:** ఇంచుపాహ్వాయ, ఇంచుపకుల,ఇంచుపకకుల, గోరంటకుల, గోంటకుల, ఘోంటకకుల, ఘోంటకుల.
- **ఋషి: పూతిమాషముని, గోత్రము: పూతిమాషస, సంకేత నామములు:** తులశికుల, తులశిషకుల, తోటకుల, తుర్యాటికుల, తోటికకుల, తులాశిష్టకుల.

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్

Live to Serve

THEME OF 2025
## HUMANITY

PROGRAMME OF THE YEAR
## COMMUNITY



Vn. Diamond * KCGF
ERUKULLA RAMAKRISHNA
International President 2025

## VCI-VICTORY

### Image Building Activities (IBA)

2025 సంవత్సరంలో వి.సి.ఐ. ఇమేజ్ పెంచేందుకు ప్రతి రెండు నెలలకో విషయంపై **వరల్డ్ రికార్డు** సృష్టించేందుకు కృషి చేద్దాం. **ఇమేజ్ బిల్డింగ్ యాక్టివిటీస్** VICTORY పతాకంపై ఆరు కార్యక్రమాలు జరుగుతాయి.

**1. మొక్కవోని దీక్షతో మొక్కలు నాటండి :**
వెయ్యిమంది వాసవియన్లు ప్రతిరోజు ఒక మొక్క చొప్పున వంద రోజులపాటు మొక్కలు నాటండి. ఇదొక రికార్డుగా నిలుస్తుంది.

**2. కవలల సమ్మేళనం:**
మనకు కవలలు అరుదుగా కనిపిస్తారు. ఎందుకంటే ప్రతి వెయ్యి జననాలలో తొమ్మిది జననాలలో మాత్రమే కవలలు పుడతారని గణాంకాలు తెలుపుతున్నాయి. అరుదైన కవలలను ఒకచోట చేర్చి ఎక్కువ మందితో ఒక సమ్మేళనాన్ని నిర్వహించి రికార్డు నెలకొల్పుదాం.

**3. బాలికలకు వెయ్యి సైకిళ్లు:**
గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలు చదువుకునేందుకు పాఠశాలలకు వెళ్లడానికి తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలలో వెయ్యి సైకిళ్లు ఒకేరోజు జూన్ 10వ తేదీన పంపిణీ చేసి రికార్డును సొంతం చేసుకుందాం.

**4. లక్ష నోట్‌బుక్స్:**
విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే లక్ష నోట్‌బుక్స్‌ను ఒకే రోజు జూన్ 14న ఆరు రాష్ట్రాల్లో పంపిణీ చేయడం ద్వారా వి.సి.ఐ.కి రికార్డు సాధిద్దాం.

**5. అతి పొడవైన జాతీయ పతాకం:**
2025 ఆగస్ట్ 15న విసిఐ ఆధ్వర్యంలో జిల్లాల సహకారంతో 5500 మంది వాసవియన్లు ఒకచోట చేరి 2100 అడుగుల త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా 2022లో గుజరాత్‌లో నెలకొల్పిన రికార్డును అధిగమించి కొత్త రికార్డు సృష్టించడం.

**6. లక్ష బెలూన్ల దీక్ష:**
వాసవిక్లబ్ అవతరణ దినం అక్టోబర్ 1 న ఆరు రాష్ట్రాలలోని వాసవియన్లు అందరూ కలిసి వి.సి.ఐ. లోగో వున్న రంగురంగుల లక్ష బెలూన్లను గాలిలోకి వదలడం ద్వారా రికార్డు సృష్టిస్తారు.

**ఈ ఆరు రికార్డుల కల్పనలో చురుగ్గా పాల్గొన్న క్లబ్‌లకు ఐకాన్‌లో ప్రత్యేక పురస్కారాలు అందజేయడం జరుగుతుంది.**

**రికార్డులు సృష్టించడంలో క్లబ్స్, జిల్లాలు ఏం చేయాలి?**

వచ్చే ఫిబ్రవరి సంచికలో...

VASAVI NEWS • POSTAL Regd.No.HQ/SD/488/2024-26 • RNI No.TELTEL/2014/58489 • JANUARY- 2025

వాసవి న్యూస్
VASAVI CLUBS INTERNATIONAL అధికారిక మాస పత్రిక

VASAVI CLUBS INTERNATIONAL®
Regd.No. 800/2008
An ISO 9001-2015 Social Service Organisation
Plot No.21, Near Childrens Park,
Sreepuri Colony, Kakaguda, Karkhana,
Secunderabad-500015.
Ph: 040-27669125 Cell: 098850 22121
**Website : www.vasaviclubs.org**
**E-mail: vasaviclubs.org@gmail.com**
**www.facebook.com/vcivasavi**

To,

Date of Posting 8th JANUARY, Date of publication 5th JANUARY

# TASKS - 2025

## క్లబ్‌లు

**వీటిని సాధించండి**

2 కొత్త క్లబ్‌లు
20 మంది కొత్త సభ్యులు (ఏ ప్రాంతం నుంచైనా)
15 కె.సి.జి.ఎఫ్ విరాళాలు
10 వి.కె.ఎస్.పి కొత్త సభ్యత్వాలు
ప్రోగ్రామ్ ఆఫ్ ద ఇయర్ నుంచి ఏవైనా 5 సేవా కార్యక్రమాలు
ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడ్ విల్ విజిట్
2024 డిసెంబర్ 31 నాటికి 1010 ఫార్మాట్లు
జనవరి 10 నాటికి ఏ.ఏ.ఎఫ్ సభ్యత్వ రుసుము
జనవరి 31 నాటికి 1006 ఫార్మాట్
మార్చి 31 నాటికి గుడ్‌స్టాండింగ్ క్లబ్ హెూదా.

**ఇవి పొందండి**

డౌన్ టు డస్క్‌కి రెండు సిమెంట్ బెంచీలు
జూన్‌లో సరస్వతి పథకం కింద రూ. 5 వేల చెక్
మిడ్‌కాన్ - 2025లో స్పెషల్ పిన్, క్లబ్ పి.యస్.టి లకు సర్టిఫికెట్లతో హానరింగ్.
ఆగస్ట్ 16 కృష్ణాష్టమికి గరికస్తంబం ఏర్పాటుకు రూ. 10 వేల సాయం
అక్టోబర్ 2 కి మహాత్మాగాంధీ విగ్రహం
డిస్కాన్‌లో వాసవి సేవారత్న బిరుదు
కేంద్రమంత్రిచే సన్మానం

## రీజన్ చైర్‌పర్సన్ (ఆర్.సి)

**ఇవి సాధించండి**

5 కొత్త క్లబ్‌లు
100 కె.సి.జి.ఎఫ్ డొనేషన్లు
50 వి.కె.ఎస్.పి కొత్త సభ్యత్వాలు
100 నూతన సభ్యత్వాలు (ఏ ప్రాంతం నుంచైనా)
రీజన్‌లోని క్లబ్‌ల ద్వారా రూ. 5 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు
వీటన్నింటినీ మార్చి 31 నాటికి సాధించాలి.

**వీటిని పొందండి**

శ్రీలంక టూర్
రీకాన్ నిర్వహణకు రూ. 50 వేల సాయం
కేంద్రమంత్రిచే వాసవి సేవా చక్రవర్తి బిరుదు

## జోన్ చైర్‌పర్సన్

**ఇవి సాధించండి**

2 కొత్త క్లబ్‌లు
50 కొత్త సభ్యత్వాలు (ఏ ప్రాంతం నుంచైనా)
20 వి.కె.ఎస్.పి కొత్త సభ్యత్వాలు
10 కె.సి.జి.ఎఫ్ డొనేషన్లు
మార్చి 31 నాటికి జోన్‌లోని క్లబ్‌లలో 70శాతం క్లబ్‌ల నుంచి 1010, 1006, ఏ.ఏ.ఎఫ్ లను సేకరించాలి.

**వీటిని పొందండి**

గోవా ట్రిప్
జోన్ సోషల్‌కు రూ. 10 వేల సాయం
గోల్డ్ మెడల్, సర్టిఫికెట్

Printed and Published by Gampa Nageshwer Rao, on behalf of VASAVI CLUBS INTERNATIONAL
Printed at Sathya Bharat Printers, Designers & Printers, 1-8-430/33, Near Venkateshwara Temple, Uma Garden, Chikkadpally, Hyderabad-500 020, Telengana. Published at Vasavi Clubs International, D.No.1-1-385/32, P&T Colony, Gandhi Nagar, Dist - Hyderabad-500 080, Telengana State. Editor : Gampa Nageshwer Rao.